


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి - 04 సంచిక - 309 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ బుధవారం 18 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-

## ప్రకాశం బ్యారేజీలో
# పడవల తొలగింపు



**- తిప్పలు పడుతున్న అబ్బులు బృందం**

అక్షర విజేత, విజయవాడ

విజయవాడలో భారీ వరదల కారణంగా కొట్టుకొచ్చి ప్రకాశం బ్యారేజీ గేట్లకు అడ్డం పడిన పడవల తొలగింపు ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. అయితే, ఈ పడవలను తొలగించడం కష్టంగా మారింది. ఇప్పటి వరకు దశలవారీగా ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం లేకుండా పోయింది. దీంతో.. కొత్త ప్లాన్ వేసి ఆ పడవలను తొలగించాలని అబ్బులు టీమ్ ప్రయత్నిస్తోంది. మంగళవారం కావడి మంత్ర వ్యూహం చేపట్టింది. వారు చేపట్టిన కావడి మంత్రం వ్యూహం ఫలిస్తోంది. దీంతో ప్రకాశం బ్యారేజ్ వద్ద ఓ బోటు పైకి లేచింది. కావడి బొట్లు నెమ్మదిగా ముందుకు లాగుతున్నారు. ఒక బోటును ఒడ్డుకు తీసుకువచ్చేందుకు అబ్బులు టీం సభ్యులు ప్రయత్నం చేసారు. బ్యారేజీ వద్ద నుంచి బండ రాళ్ల దాటి ముందుకు అబ్బులు టీం సభ్యులు తీసుకువచ్చారు. సూయజ్ గేట్లు వద్ద సేఫ్టీ వాల్ ఉన్న కారణంగా వ్యూహం మార్చారు. సేఫ్టీ వాల్ దెబ్బ తినకుండా వేరే విధానం అమలు చేసి బోట్స్ బయటకు తీయాలని నిర్ణయం తీసుకున్నారు. భారీ కార్గో బోట్లపై టన్ను బరువు ఉన్న గడ్డర్లను వెల్డింగ్ చేసి మునిగిన బోట్‌ను

## బంగాళాఖాతంలో
# వాయుగుండం

**- ఏపిలో మరోమారు వర్ష హెచ్చరిక**



అక్షర విజేత, అమరావతి,

ఇటీవల ఏపీలో వర్షాలు, వరదలు బీభత్సం సృష్టించాయి. తాజాగా వాతావరణ శాఖ మరోమారు వర్షాలప హెచ్చరించింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతం ఆగ్నేయ దిశగా వాయుగుండం కొనసాగుతోంది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాలో వానలు పడతాయని ప్రకటించింది. మంగళ, బుధ, గురు వారాల్లో ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాలో వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు.పలు చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వాన పడే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే ఛాన్స్ ఉంది. ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా తీర ప్రాంత ప్రజలు అలర్ట్‌గా ఉండాలని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా ఇప్పటికే శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామ రాజు, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి తేలికపాటి వర్షాలు కురుస్తున్నాయి.

## జత్వానీ కేసులో తప్పుడు
# ఆరోపణలు

**- దుష్ప్రచారంతో నిజాలు దాచలేరు**

**- మాజీమంత్రి పీతల సుజాత ఆగ్రహం**



విశాఖపట్టణం,అక్షర విజేత,

ఏపీ రాజకీయాల్లో బాలీవుడ్ నటి కాదంబరి జత్వానీ కేసు పెను సంచలనాలు సృష్టిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ కేసులో వైసీపీ నేతలపై పలు ఆరోపణలు వచ్చాయి. అయితే ఈ కేసుపై మాజీ మంత్రి పీతల సుజాత స్పందించారు. వైసీపీ నేతలు, మాజీ సీఎం జగన్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. విశాఖపట్నంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పీతల సుజాత మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ... బాలీవుడ్ నటి జత్వానీ కేసులో భయంతోనే.. నీలి మీడియా తప్పుడు రాతలు రాస్తోందని ఆరోపణలు చేశారు. నీలి మీడియాలో మహిళలను కించపరుస్తూ తప్పుగా రాయటాన్ని తీవ్రంగా ఖండించారు. జత్వాని కేసుకు దేశవ్యాప్త మద్దతు లభిస్తోందని అన్నారు. నీలి మీడియా మాత్రం దోషులను కాపాడేందుకు తప్పుడు రాతలు రాస్తోందని పీతల సుజాత ఆరోపించారు.కుట్రపూరితంగా

2లో

## పునరుత్పాదక విద్యుత్‌కు
# ప్రోత్సాహం

**○ గాంధీనగర్ సదస్సులో మంత్రి గొట్టిపాటి**



గాంధనగర్,అక్షర విజేత,

ఏపీలో పునరుత్పాదక విద్యుత్ ఆధారంగా ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్ కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్‌ను అందించడమే లక్ష్యంగా తాము పని చేస్తున్నట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి

2

## యువతకు స్ఫూర్తినిచ్చేలా
# చంద్రబాబు పనితీరు

**○ వరదల్లో ఆయన తీసుకున్న చర్యలు భేష్**

**○ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రశంసలు**



2

శ్రీకాకుళం,అక్షర విజేత,

విజయవాడ వరదలపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ప్రశంసల వర్షం కురిపించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. విజయవాడలో అంత పెద్ద వరద వచ్చాక పది రోజుల్లో మళ్లీ సాధారణ స్థాయికి తేవటం కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనితీరు వల్లే సాధ్యం అయ్యిందన్నారు. ఇది నేను కాదు.. వరదల్లో ఇబ్బందులు పడ్డ ప్రజలను ఎవరిని అడిగినా చెబుతారని అన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి కూడా ఓ సామాన్యుడిలా ఇంటింటికి వెళ్లి అందరినీ కలిసి భరోసా ఇచ్చారన్నారు. యువకులమైన తమకు స్ఫూర్తినిచ్చే కార్యక్రమాలను ముఖ్యమంత్రి చేశారని.. అందరి తరపున ఆయనకు కేంద్రమంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఆ వయసులో కూడా కష్టపడి పనిచేసే మనస్తత్వం ఉన్న ముఖ్యమంత్రి దొరకడం ఏపీ ప్రజల

## పునరుత్పాదక విద్యుత్‌కు ప్రోత్సాహం

చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తాము కీలక లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లు తెలిపారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను అందుకునే దిశగా సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులను ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. దీనితో పాటు విద్యుత్ స్టోరేజి సాంకేతికత కూడా వినియోగిస్తామన్నారు. ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ గుజరాత్‌లోని గాంధీనగర్‌లో 'రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్–2024'లో పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులతో చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలు, మానవ వనరుల గురించి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం 3.0 సంస్కరణలను అమలు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా విద్యుత్ స్టోరేజి విధానంపై ప్రధానంగా దృష్టి పెట్టామని చెప్పారు. విద్యుత్ స్టోరేజికి ఆంధ్రప్రదేశ్ ను కేరాఫ్ అడ్రెస్‌గా నిలిపే లక్ష్యంతో తాము పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ను ఎనర్జీ క్యాపిటల్‌గా గుర్తింపు తీసుకొస్తామన్నారు. దీనికోసం పెద్ద ఎత్తున బ్యాటరీ స్టోరేజి విధానం, పంప్డ్ హైడ్రో స్టోరేజి, ఇతర అభివృద్ధి చెందిన విద్యుత్ స్టోరేజి సాంకేతికతను వినియోగిస్తామని చెప్పారు. రూఫ్‌టాప్ సోలార్, డీ– సెంట్రలైజ్డ్ మైక్రో గ్రిడ్ల ఏర్పాటుతో విద్యుత్ ఉత్పత్తిని ప్రజలకు మరింత చేరువ చేసి, క్షేత్రస్థాయిలో ఇంధన భద్రత పెంచుతామని వివరించారు.

## యువతకు స్ఫూర్తినిచ్చేలా చంద్రబాబు పనితీరు

అదృష్టమన్నారు. చంద్రబాబు ఇంతగా కష్టపడుతుంటే...ప్రతిపక్షాలు మాత్రం ఇంకా రాజకీయమే చేస్తున్నాయని మండిపడ్డారు. ఇలాంటి సమయంలో మానవతా దృక్పథంతో అందరూ కలిసికట్టుగా రావాలని.. కానీ ప్రతిపక్షం వాళు మాయ మాటలు చెప్పి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా కామెంట్స్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికీ రాజకీయాలు చేస్తున్నారన్నారు. వాళ్లు ఏమి చేసినా పప్పులు ఉడకటం లేదు కాబట్టి సహించుకోలేకపోతున్నారని వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ఫలితాలలో ఎలాంటి పరిస్థితి ఉందో ప్రజలు వాళ్లకు చూపించారన్నారు. అయినా ఇంకా వాళ్ళ స్టైల్ మార్చుకోకుండా రాజకీయాలు చేస్తూ ఉంటే ఆ 11 కూడా వాళ్లకు ఉంటాయో లేదో డౌట్‌గా ఉంది అంటూ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యలు చేశారు.

## జత్వానీ కేసులో తప్పుడు ఆరోపణలు

మహిళలందరినీ ఇబ్బందులకు గురిచేయాలని వైసీపీ నేతలు చూస్తున్నారని మండిపడ్డారు. ఇది వారి దిగజారుడు రాజకీయానికి నిదర్శనమని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి స్క్రిప్ట్‌తోనే జత్వానిపై కేసులు నమోదు చేస్తున్నామని అన్నారు. జత్వానిని, ఆమె తల్లిదండ్రులను వైసీపీ నేతలు దారుణంగా హింసించారని ఆరోపించారు. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ 151 నుంచి 11 సీట్లకు పడిపోయేసరికి జగన్ రెడ్డి మైండ్ బ్లాక్ అయిందని పీతల సుజాత ఆరోపణలు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో లాగా కూటమి ప్రభుత్వంలో చేస్తామంటే కుదరదని స్పష్టం చేశారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా చర్యలు తప్పకుండా తీసుకుంటామని పీతల సుజాత హెచ్చరించారు. వైసీపీ నాయకులు గత ఐదేళ్లలో చేసిన కబ్జాల వల్ల బుడమేరు వరద నీరు విజయవాడలోకి వచ్చి విధ్వంసం సృష్టించిందని తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాదెండ్ల బ్రహ్మం అన్నారు. బుడమేరు ఆక్రమణలను ఇప్పటికైనా తొలగించకపోతే భవిష్యత్తులో విజయవాడ పట్టణానికి మరిన్ని విపత్తులు పొంచి ఉన్నాయని హెచ్చరించారు. వైసీపీ నేత విజయసాయి రెడ్డికి విజయవాడ ప్రజలు ముఖ్యం కాదా అని ప్రశ్నించారు. బుడమేరు పరివాహక ప్రాంతాల్లో వైసీపీ నాయకులు చేసిన ఆక్రమణలు ముఖ్యమో? తేల్చుకోవాలని సవాల్ విసిరారు. బుద్ధి, జ్ఞానం ఉన్న వారెవరు బుడమేరు ఆక్రమణల తొలగింపునకు చంద్రబాబు అ÷–దదె ఇంటికి లంకె పెట్టరని నాదెండ్ల బ్రహ్మం అన్నారు. చంద్రబాబు అ÷–దదెకు ఉన్న ఇల్లు ఆయన సొంతం కాదని ముందుగా పులివెందుల ఎమ్మెల్యే అతని బ్యాచ్ తెలుసుకోవాలని అన్నారు. బుడమేరు ఆక్రమణలు తొలగించవద్దని.. దమ్ముంటే సాయిరెడ్డి విజయవాడ నడిబొడ్డున నిలబడి చెప్పాలని నాదెండ్ల బ్రహ్మం సవాల్ విసిరారు.

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్‌లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు రాయదుర్గం మండలంలోని అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్‌లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. గుమ్మగట్ట మండలంలోని భూపసముద్రం గ్రామ శివారులో ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మంగళవారం ఉదయం పట్టుకుని విచారించారు. ఇసుక తరలింపునకు ఎలాంటి అనుమతి పత్రాలు లేవని గుర్తించినట్లు తెలిపారు. ట్రాక్టర్ యజమానం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రూ.2 లక్షల తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన



**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

అనంతపురం జిల్లా కూడేరు ఎంఈఓపై ఏసీబీ దాడులు చేశారు. ఓ కార్పొరేట్ పాఠశాల యాజమాన్యం నుంచి రూ.2 లక్షలు లంచం తీసుకుంటూ ఎంఈఓ చంద్రశేఖర్ రెడ్ హ్యాండెడ్గా పట్టపడ్డారు గొట్టుకూరు వద్ద ఉన్న కార్పొరేట్ స్కూలు అనుమతుల కోసం ఎంఈఓ రూ.2 లక్షలు డిమాండ్ చేసినట్లు సమాచారం. దీంతో పాఠశాల యాజమాన్యం ఏసీబీని ఆశ్రయించింది. అనంతపురంలో నగదు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు కూడేరుకు తరలించారు.

# ప్రకాశం బ్యారేజీలో పడవల తొలగింపు

పైకి లేపారు. అయితే మరోవైపు .. వాటర్ లోడింగ్ ఎలాన్ అమలు చేసి బయటకు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం గొల్లపూడి నుంచి ఆరు కార్గో పడవలను రప్పించి.. వాటిలో రెండింటిని పూర్తిగా నీటిలో నింపి పడవలకు లాక్ చేయనున్నారు. నదిలో చిక్కుకున్న పడవ నీటిలో మునిగిపోవడంతో రెస్క్యూకి ఆటంకం కలిగింది. లాగే కొద్దీ రోప్, క్రేన్‌పై బరువు పెరుగుతోంది. గేట్లకు అడ్డం పడిన పడవను ప్రకాశం బ్యారేజీ వద్ద నుంచి పది అడుగులు ముందుకు తీసుకువచ్చారు. అయితే, నీట మునిగిన పడవను కూడా బయటకు తీసేందుకు రెస్క్యూటీమ్ ప్రయత్నాలు చేస్తోంది. అండర్ వాటర్ ఆపరేషన్ ఇంకా పూర్తి కాలేదు. నీటిలో ఒత్తిడి ఎక్కువగా ఉండటంతో బోటును డైవింగ్ టీమ్ పూర్తిగా కట్ చేయలేకపోతోంది . ప్రవాహ ఉధృతి కూడా డైవర్లకు ఇబ్బందిగా మారింది. కట్ చేసిన రంధ్రాల నుంచి పడవలోకి నీరు చేరుతోంది. దీంతో కటింగ్ ప్రక్రియను నిలిపివేసి.. భారీ రోప్ సహాయంతో ఒడ్డుకు లాగే ప్రయత్నం చేస్తున్నారు. అయితే, ఇక్కడా సమస్యే ఎదురవుతోంది. పొజిషన్ నుంచి పడవలు అస్సలు కదలడం లేదు. దీంతో నయా ఎ÷–లాన్‌కు అబ్బులు టీమ్ సభ్యులు శ్రీకారం చుట్టారు. టీవల కురిసిన భారీ వర్షాల కారణంగా అటు కృష్ణా నది.. ఇటు బుడమేరు.. మరోవైపు మున్నేరు ఉప్పొంగి ప్రవహించాయి. దీంతో విజయవాడ పరిసర ప్రాంతాలు నీట మునిగాయి. ఇక నీటి ప్రవాహ ధాటికి ఒడ్డున నిలిపిన భారీ పడవలు సైతం కొట్టుకొచ్చాయి. ఓ మూడు భారీ సైజు పడవలు కొట్టుకొచ్చి ప్రకాశం బ్యారేజీ గేట్లకు అడ్డం పడ్డాయి. దీంతో నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడింది. ఈ పడవలను తొలగించేందుకు ప్రభుత్వం అబ్బులు టీమ్‌ను ఏర్పాటు చేసింది. అబ్బులు టీమ్ ఈ పడవలను తొలగించేందుకు ముమ్మరంగా ప్రయత్నిస్తోంది.

## మాదిగ గోవిందమ్మ పై దాడికి పాల్పడిన వారందరినీ అరెస్టు చేయాలి!

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కల్లుకుంట గ్రామాన్ని సందర్శించి గోవిందమ్మ కుటుంబానికి అండగా ఉండాలి!
- గోవిందమ్మ కుటుంబానికి పూర్తి న్యాయం జరగకపోతే అన్ని దళిత సంఘాలతో కలిసి కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తాం!



**అక్షర విజేత ఎమ్మిగనూరు:**

పెద్దకడబూరు మండలం కల్లుకుంట గ్రామంలో దళిత మహిళా అయిన మాదిగ గోవిందమ్మ పై అగ్రవర్ణాలకు చెందిన వారు కొందరు అమానుషంగా దాడి చేసి వివస్త్రను చేసి ఊర్లో నగ్నంగా చేసి ఆమె పై దాడి చేసి సభ్య సమాజం తలదించుకునేలా వందలాది మంది దాడి చేస్తే పోలిసులు మాత్రం కేవలం పది మంది పై మాత్రమే కేసులు నమోదు చేసి అదికూడా కేవలం కులం పేరుతో దూషించినట్లు ఎఫ్ఐఆర్ లో నమోదు చేయండి చాలా సిగ్గు చేటు అని కోసిగి మండలం దళిత నాయకులు సల్మాన్ రాజు,దేవన్న,యం పి టి సి సభ్యులు రాజు, లింగమూర్తి,మారేష్ అన్నారు వారు ఎమ్మిగనూరు లో ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మాదిగ గోవిందమ్మ ను పరామర్శించి జరిగిన దాడి గురించి వివరాలు తెలుసుకున్నారు అనంతరం సల్మాన్ రాజు మాట్లాడుతూ కల్లుకుంట గ్రామాన్ని కలెక్టర్, యస్ పి సందర్శించి గోవిందమ్మ పై జరిగిన దాడి పై విచారణ చేసి దాడికి పాల్పడిన వారందరి పై కేసు నమోదు చేసి అందరినీ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు అలాగే గోవిందమ్మ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని వారికి రక్షణ కల్పించి ప్రభుత్వం ఆర్థికంగా అందుకోవాలని గోవిందమ్మ పై దాడి చేసిన వారిపై బలమైన సెక్షన్లు నమోదు చేసి గోవిందమ్మ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.గోవిదంమ్మ కుటుంబానికి న్యాయం జరగకపోతే అన్ని దళిత సంఘాలతో కలిసి కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తాం అని వారు అన్నారు.

## నేర సమీక్షా సమావేశం నిర్వహించిన విజయవాడ పోలీసు కమిషనర్



**అక్షర విజేత, కృష్ణా జిల్లా బ్యూరో**

ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో కమిషనరేట్ పరిధిలోని డిప్యూటి పోలీస్ కమీషనర్లు, అన్ని డివిజన్ల అసిస్టెంట్ పోలీస్ కమీషనర్లు, ఇనస్పెక్టర్లు మరియు ఎస్.హెచ్.ఓ.లతో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు మంగళవారం నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.మహిళలు, చిన్న పిల్లలపై నేరాలకు పాల్పడే వారిపైన కఠిన చర్యలు, నేరాల కట్టడికి ప్రత్యేక చర్యలు, సైబర్ నేరాలు, గంజాయి, మద్యం అక్రమ రవాణా అరికట్టడం, దొంగతనం, కొట్లాట కేసులు, కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ విధానం, చెడు నడత కలిగిన వారిపై నగర బహిష్కరణలు, అలవాటు పడిన నేరస్తులపై పి.డి.యాక్ట్ లు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ మొదలగు అంశాలపై మరియు సి.సి.టి.ఎన్.ఎస్.,పై కులంకుషంగా చర్చించి అధికారులకు తగు సూచనలు మరియు సలహాలను అందించారు. అనంతరం 15 రోజులలో జరుగబోవు దసరా మహొత్సవాలలో ధర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు చర్యలు గురించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడుతూ నగరంలో క్రమం తప్పకుండా ప్రతిరోజు అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో ఫుట్ పెట్రోల్లింగ్/ విసిబుల్ పోలిసింగ్ మరియు ఈ పహారా నిర్వహించి బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్ మరియు అనుమానిత వ్యక్తులపై " నిఘా" ఏర్పాటు చెయ్యాలని, ముఖ్యంగా నిర్మానుష్య ప్రదేశాలలో ( చీకటి ప్రదేశాలు, అసాంఘిక కార్యకలాపాలు జరుగు ప్రదేశాలలో) లా, ఆర్డర్, టాస్క్ ఫోర్సు, స్పెషల్ బ్రాంచ్ మరియు ఆర్మడ్ రిజర్వ్ సిబ్బంది కో ఆర్డినేషన్ తో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పటిష్ట "నిఘా" ఏర్పాటు చెయ్యాలని అన్నారు. కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి, వాటిని కోర్ట్ నందు చార్జ్ షీట్ ఫైల్ చేసి, సి.సి.నెంబర్లు వచ్చేవిధంగా చూడాలి అని తెలిపారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదులు, విశేషాలు వంటి వాటిని పైఅధికారులు దృష్టికి చేరే విదంగా మరియు ఫిర్యాదికి చట్టబద్ధంగా త్వరితగతిన న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో డి.సి.పి.లు గౌతమీ షాలి ,కె.ఎం.మహేశ్వర రాజు, కృష్ణమూర్తి నాయుడు, అడిషినల్ డి.సి.పి.లు జి.రామకృష్ణ, ఏ.వి.ఎల్.ప్రసన్న కుమార్, ఏ.సి.పి.లు, ఇన్ స్పెక్టర్లు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో మనకు సంపూర్ణ ఆరోగ్యం



**రామసముద్రం.సెప్టెంబర్ 17 అక్షర విజేత.**

సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రం పాటించాలని కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఊ లపాడులో స్వచ్ఛత హి సేవపై విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్ల అవశ్యకత, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై ప్లకార్డులు చేతబట్టి ర్యాలీగా ఊరేగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ సూక్ష్మజీవుల దినోత్సవం






**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

రాయదుర్గం మండలంలోని స్థానిక కే టి ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం సూక్ష్మజీవ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ సూక్ష్మజీవుల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. రఘురామ మూర్తి సూక్ష్మజీవ శాస్త్ర విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ప్రకృతి అంతటా విస్తరిం చిన సూక్ష్మజీవుల ప్రభావం కారణంగా ప్రాణుల మనుగడ జరుగుతున్నదని, సూక్ష్మజీవుల దినోత్సవ ప్రాధాన్యతను తెలుసుకోవాలనీ, వ్యవసాయ, పర్యావరణ, ఆరోగ్యం మరియు పరిశ్రమ రంగాల్లో సూక్ష్మజీవుల ప్రాముఖ్యతను తెలియజేశారు. సూక్ష్మ జీవ శాస్త్ర అధ్యాపకుడు గోవర్ధన్ మాట్లాడుతూ, సూక్ష్మజీవులు మనం పుట్టినప్పటినుంచి మరణించేదాకా మనతోనే సహజీవనం చేసి మనమల్ని రక్షిస్తాయని మనకి మంచి చేసే సూక్ష్మజీవులు ఎన్నో రకాలుగా ఉంటాయని వాటిపైన ఇంకా ఎన్నో పరిశోధనలు జరగాలని విద్యార్థినీ, విద్యార్థులు కూడా ఈ విషయపరంగా పరిశోధనల వైపు అడుగులు వేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు అధ్యాపకులు డాక్టర్ కే లక్ష్మీనారాయణ,ఫరీసా, బాలానరసింహులు ,బాబు,విజయ్ కుమార్, గురుమూర్తి ,వినోద్, చంద్రశేఖర్, మల్లికార్జున్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్‌ఆఫీసర్లు, డి నారాయణ జి.కోదండరాములు , సి.నాగప్ప సూక్ష్మ జీవశాస్త్ర అధ్యయన విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హై సేవ కార్యక్రమం

**అక్షర విజేత**
**చిలకలూరిపేట**




చిలకలూరిపేట పురపాలక సంఘం నందు స్వచ్ఛత హై సేవ –2024 కార్యక్రమము లో భాగముగా మొదటి రోజున స్వచ్ఛత హై సేవ అవగాహన ర్యాలీ మున్సిపల్ కార్యాలయం నుండి ప్రారంభించడము జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధి గా పురపాలక సంఘ మునిసిపల్ చైర్మన్ షేక్. రఫాని, మున్సిపల్.కమిషనర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమము లో వార్డు మెంబర్లు,శానిటరీ ఇన్స్పెక్టర్ లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవాడ వరద బాధితులకు లక్ష్మీపురం జనసైనికులు బియ్యం సేకరణ





**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా

గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం లక్ష్మీపురం గ్రామం నుండి. విజయవాడ వరద బాధితుల కొరకు బియ్యం సహాయం వారికి అందించాలని ఉద్దేశంతో గోపాలపురం. జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు పిలుపుమేరకు సేకరించిన బియ్యాన్ని దేవరపల్లి కార్యాలయంలోడి. సువర్ణ రాజు కి లక్ష్మీపురం జనసేన పార్టీ గ్రామ నాయకులు పోలుమటి నాని, పోలూమటి లక్ష్మణ్ ఆధ్వర్యంలో 1100 కేజీలు బియ్యాన్ని దేవరపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో సువర్ణరాజు కి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం జనసైనికులు పాకా మురారి, దెయ్యాల సతీష్, కొనాల గౌతమ్, పోలుమాటి అంబేద్కర్, పాకా చిన్న, సాత్విక్ మరియు దేవరపల్లి మండలం ఉపాధ్యక్షులు చప్పటి శివనాగప్రసాద్.డి.టీంకు, తదితరులు పాల్గొన్నారు.

# దేవరపల్లిలో.జాతీయ స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం





**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి బస్టాండ్ ఆవరణలో మంగళవారం జాతీయ స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని2024. నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా దేవరపల్లిలోని బస్టాండ్ ఆవరణలో పరిసరాలను శుభ్రం చేయుట జరిగినది ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్. కడిమి వీర కుమారి. గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్స్. కైరం అప్పారావు, పచ్చ రాంగోపాల్, తెలుగుదేశం నాయకులు ఉప్పులూరి రామారావు, యలమాటి అక్కిరాజు , ఓరుగంటి లక్ష్మీపతి రాజు . ఎంపీడీవో పి ప్రభాకర్ రావు, పంచాయతీ కార్యదర్శి, నెట్ట రవి కిషోర్, సచివాలయ సిబ్బంది. ప్రజా ప్రతినిధులు.. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్కూల్ పిల్లలకు స్నాక్స్ పంపిణీ చేశారు.

# రెండవరోజు కొనసాగుతున్న మెగా వైద్య శిబిరం





**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలో ప్రముఖ సామాజికవేత్త పెన్మెత్ససుబ్బరాజు ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి గ్రామ పరిసర ప్రాంత ప్రజలు అశేష సంఖ్యలో విచ్చేసి తమ ఆరోగ్య సంబంధిత సమస్యలను నిపుణులైన వైద్యులచే పరీక్షలు జరిపించుకొని వారు అందించిన సలహాలు సూచనలు పొందుతూ తగిన వైద్య పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులను అందజేశారు.ఎన్టీఆర్ ట్రస్ట్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన బ్లడ్ బ్యాంక్ వద్దకు రక్తదాతలు అశేష సంఖ్యలో పాల్గొని రక్తదానం చేస్తున్నారు.మాజం కోసం సుబ్బరాజు చేస్తున్న సేవలనుప్రజలుకొనియాడుతున్నారు వైద్య సేవలతో పాటు వచ్చిన రోగులకు ఆహార , మంచినీటి సదుపాయాన్ని సమకూర్చారు. రెండో రోజు జరిగిన కార్యక్రమంలో. గ్రామ టిడిపి అధ్యక్షుడు బొల్లిన భాస్కరరావు, బల్ల సూరి చక్రం, గద్దె శ్రీనివాసరావు, ప్రత్తిపాటీ హరినాథ్, మంద జనార్ధన్,. సొసైటీ సీఈఓ మంద పెదబాబు,. తదితర దేవరపల్లి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆవాస్ యోజన పథకంలో గృహప్రవేశాలు



**అక్షర విజేత , దేవరపల్లి**

ప్రధానమంత్రి యావాస్ యోజన గ్రామెణ్ పథకం ద్వారా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దుద్దుకూరు గ్రామంలో . నిర్మించిన నూతన గృహాలను మంగళవారం గృహ ప్రవేశాలు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కరుటూరి శ్రీరామమూర్తి , ముళ్ళ పూడి సత్యనారాయణ, కాకర్ల రామారావు , ముళ్ళపూడి దొరాజీ చౌదరి ఆధ్వర్యంలో నూతన గృహప్రవేశాలు చేయటం జరిగింది ఈ కార్యక్రమం లో. గ్రామ సర్పంచ్ బొంత నాగమణి, సొసైటీ చైర్మన్ కాంద్రు రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు హౌసింగ్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.



## దేవరపల్లి జడ్పీ హైస్కూల్లో నులిపురుగులు నివారణ మందులు పంపిణీ

**అక్షర విజేత, దేవరపల్లి**

దేవరపల్లి మండలం లో ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నులిపురుగుల మందుల పంపిణీ కార్యక్రమం వైద్య సిబ్బంది ఎంతో కృషితో దిగ్విజయంగా పూర్తి చేశారు. మండల కేంద్రమైన దేవరపల్లిలో జడ్పీ పాఠశాల మరియు మరో రెండు స్కూల్స్ లలో ఏఎన్ఎం మాణిక్యం ఆధ్వర్యంలో 1470 మంది విద్యార్థులకు ఈ నులిపురుగుల మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు నులిపురుగులు మందులు వేయడం వల్ల ఆకలి పెరిగి, చర్మ సంబంధిత వ్యాధులు దరికి చేరకుండా ఉంటాయని, అలాగే శరీరంపై దురదలు, బొబ్బలు మొదలగు వ్యాధుల నుంచి దూరంగా ఉండవచ్చునని ఏఎన్ఎం మాణిక్యం పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేసే విధంగా తగిన సౌకర్యాలు కూడా కల్పించిందని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో. ప్రధానోపాధ్యాయురాలు బి శ్రీలక్ష్మి, ఏఎన్ఎం జయశ్రీ , ఆశలు స్వర్ణ, కుమారి, ప్రసన్న లు పాల్గొన్నారు.





## దేవరపల్లిలో.జాతీయ స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి బస్టాండ్ ఆవరణలో మంగళవారం జాతీయ స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని2024. నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా దేవరపల్లిలోని బస్టాండ్ ఆవరణలో పరిసరాలను శుభ్రం చేయుట జరిగినది ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్. కడిమి వీర కుమారి. గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్స్. కైరం అప్పారావు, పచ్చ రాంగోపాల్, తెలుగుదేశం నాయకులు ఉప్పులూరి రామారావు, యలమాటి అక్కిరాజు , ఓరుగంటి లక్ష్మీపతి రాజు . ఎంపీడీవో పి ప్రభాకర్ రావు, పంచాయతీ కార్యదర్శి, నెట్ట రవి కిషోర్, సచివాలయ సిబ్బంది. ప్రజా ప్రతినిధులు.. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్కూల్ పిల్లలకు స్నాక్స్ పంపిణీ చేశారు.



# దళిత మహిళను వస్త్ర హీనురాలను చేసి అవమానించిన

# ఎస్పీ కలెక్టర్ సందర్శించలేని దుస్థితిలో వ్యవస్థ, మాజీ

# ఎం.ఆర్పి.ఎస్ జిల్లా నాయకులు!

**అక్షర విజేత కర్నూల్ జిల్లా బ్యూరో:**
పెద్దకడబూరు మండలం కల్లుకుంట గ్రామంలో కుమారుడు కులాంతర వివాహం చేసుకున్నాడన్న నేపంతో అబ్బాయి తల్లి మాదిగ గోవిందమను ఇంట్లో ఉన్న దాన్ని ఎత్తుకెళ్లి వస్త్రహీనురాలను చేసి స్తంభం కట్టేసి సభ్య సమాజం తలదించుకునేలా అవమానించి,గాయపరిచిన కనీసం జిల్లా ఎస్పీ  కలెక్టర్ గ్రామాన్ని దర్శించి జరిగిన విషయం తెలుసుకోలేని, దురవస్థలో హెూంశాఖ రెవెన్యూ శాఖ ఉందని ,మాజీ ఎం.ఆర్పి.ఎస్ జిల్లా నాయకులు బొగ్గుల తిక్కన్న గుమ్మల లక్ష్మన్న ఆరె కంటి జమ్మన్న ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం అగ్రవర్ణ చేతుల్లో అవమానించబడి గాయపరచబడిఎమ్మిగనూరు పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాదిగ గోవిందమ్మను ఈ సందర్భంగా వారు పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్న నేటికీ దళితులను మనుషులు మనుషులుగా చూడలేని దృవ్యస్థలో  అగ్ర వర్ణ సమాజం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కుమారుడు కులాంతర  చేసుకోవడం మాదిగ గోవిందమ్మ కుటుంబం చేసిన పాపమని ఈ నెపాన్ని అగ్రవర్ణ సమాజం సాకుగా చూపి, గ్రామంలోకి పంట నమోదు నిమిత్తమై వచ్చిన గోవిందమ్మను సభ్య సమాజం తలదించుకునే విధంగా అవమానించారని ఇంతకీ అగ్రవర్ణ కులపువాళ్లకు మానవత్వం లేదాని వారి ప్రశ్నించారు, దళిత గోవిందమ్మ అవమానించడంలో కేవలం చాకలి కులం వారు మాత్రమే అందులో లేరని ఇంకా బీసీల్లో బలమైన కులాలు పాత్ర కూడా ఇందులో ఉందని వారు తెలిపారు యావత్ రాష్ట్రం మొత్తం పెద్దకడబూరు మండలం కల్లుకుంట వైపు చూసి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా జరిగిన నీచాది నీచమైన సంఘటను ఖండిస్తున్న కర్నూలు జిల్లా ఎస్పీ గాని కలెక్టర్ గాని గ్రామాన్ని సందర్శించి మాదిగ గోవిందమ్మ కుటుంబానికి జరిగిన అన్యాయాన్ని తెలుసుకోలేకపోవడం వ్యవస్థలో ఉన్నటువంటి ఉన్నతమైన అధికారులు, దళితులపై దాడులు జరిపి అవమానించిన జిల్లా ఉన్నతాధికారులుఏ విధంగా స్పందిస్తున్నారో అర్థం అవుతుందని వారు తెలిపారు ,అగ్రవర్ణాల పైన దాడులు చేస్తే క్షణాల్లో గ్రామాల్లోకి వెళ్లి విషయాన్ని కనుగొని కేసులు నమోదు చేసే జిల్లా ఎస్పీ ఒక దళిత మహిళను వస్త్రహీనురాలను చేసి నీచాతి నీచంగా మానవత్వాన్ని మంటగలిగే విధంగా అవమానించిన ఎందుకు గ్రామాన్ని సందర్శించలేదని , అగ్రవర్ణాలపై దాడులు జరిగితే స్పందిస్తారా దళితులపై జరిగితే స్పందించరా అని





వారు జిల్లా ఎస్పీని కలెక్టర్ ను ప్రశ్నించారు ఇప్పటికైనా జిల్లా ఎస్పీ గారు కలెక్టర్ గారు కల్లుకుంట గ్రామాన్ని సందర్శించి దళిత గోవిందమ్మ ను అవమానించిన సంఘటనలో ఉన్న అగ్రకుల పెత్తందారులందరి పై విచారణ చేసి కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు అలాగే గోవిందమ్మ కుటుంబానికి రావలసిన ప్రభుత్వ బెనిఫిట్స్ అంతా కలెక్టర్ చొరవ తీసుకొని అందజేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# కల్లుకుంట ఘటనలో మానవీయతను చూస్తాం ఎస్పీ!





**అక్షర విజేత కర్నూల్ జిల్లా బ్యూరో:**
కల్లుకుంట ఘటన అవమానీయమైనదని,  నిష్పక్షపాత విచారణ జరిపిస్తామని గౌరవ ఎస్పీ బిందు మాధవ్  పేర్కొనడం జరిగింది. ఎస్పీ సూచనలు మేరకు, సంబంధిత ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్  కలవడం జరిగింది. బి.ఎస్.ఎస్ ఈ ఘటనకు సంబంధించిన వివరాలు మరియు ఆధారాలతో సమర్పించడం  అభినందించదగ్గ విషయమని, రామతీర్థం అమరేష్ ను అవసరమైతే కచ్చితంగా ఇన్వెస్టిగేషన్లో భాగం చేస్తామని ఎస్పీ బిందు మాధవ్  హామీ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న బిఎస్ఎస్ చీఫ్ హైకోర్టు అడ్వకేట్ కాకర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ, అందరూ కలిసి ఉండాలని, శాంతి సాబ్రాతృత్వంతో మెలగాలని, ఈ ఘటనను కేవలం మానవీయ మహిళ కోణంలోనే చూడాలని, కులాల ఆధారంగా నవ సమాజాన్ని నిర్మించలేమని,కులాల ఐక్యమత్యమే దేశాభివృద్ధికి సూచన, గతంలోనే బిఎస్ఎస్ దేశవ్యాప్తంగా అనేక సామాజిక సాంఘిక మార్పులు తెచ్చింది అని ఆయన పేర్కొన్నారు. పెద్ద కడుబూరు ఎస్సై నిరంజన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ బిఎస్ఎస్ అధ్యక్షుడు అమరేష్ ఆధారాలతో కూడిన నివేదిక సమర్పించగా, సంబంధిత ఎస్సై ,  తాను నిజంగా ఘటనను నిష్పక్షపాతంగా



ఖండిస్తున్నానని, ఇందులో ఖచ్చితంగా ఎవరు ఉన్న ఉపేక్షించబోనని, సంబంధిత ఆధారాల ఆధారంగా ఇన్వెస్టిగేషన్ చేసి మిగతా నిందితులను చేర్చడం జరుగుతుంది ఆయనకు హామీ ఇవ్వడం జరిగింది.

# పతిపాదనలు పంపిస్తే...లైబ్రరీకి

# వనరులు సహకరిస్తాం:జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

**అక్షర విజేత విజయనగరం ప్రతినిధి::**
జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని గురజాడ కేంద్ర గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ మంగళవారం సందర్శించారు. గురజాడ కళాక్షేత్రం వద్ద విశాలాంధ్ర పుస్తక ప్రదర్శన ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన అనంతరం గ్రంథాలయ సంస్థ కార్యదర్శి లక్ష్మి ఆహ్వానం మేరకు గ్రంథాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ వున్న విద్యార్ధులతో మాట్లాడి వారు ఏ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు ఇక్కడ చదువుతున్నదీ అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ విద్యార్ధులకు అందుబాటులో వున్న పుస్తకాలు, పోటీ పరీక్షల పుస్తకాల లభ్యత తదితర అంశాలను తెలుసుకున్నారు. గ్రంథాలయ నిర్వహణకు వనరుల లభ్యతపై సంస్థ కార్యదర్శిని ఆరా తీశారు. ప్రతిపాదనలు సమర్పిస్తే గ్రంథాలయ అభివృద్ధికి జిల్లా యంత్రాంగం పరంగా తగిన సహకారం అందించే ప్రయత్నం చేస్తామన్నారు.



## మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలి. ప్రిన్సిపాల్ భరత్ కుమార్ నాయక్.



**అక్షర విజేత అరకులోయ.**
అరకులోయ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల బోటని విభాగం,జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మంగళవారం డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం చురుగ్గా జరిగింది.పర్యావరణ పరిరక్షణలో భాగంగా అలంకరణ మొక్కలు అరేకేసి  ఫ్యామిలీకి చెందిన మొక్కలు అలాగే బోగన్ విలియ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు . ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు కలిసి కళాశాల ఆవరణలో 20 మొక్కలు నాటారు.ఈ సందర్భంగా  ప్రిన్సిపాల్ డాక్టర్ కే భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యార్థులు నిరంతరం మొక్కలు నాటుతూ వాటిని రక్షించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు . మొక్కలు నాటడంతో బాధ్యత తీరిపోదని వాటిని సంరక్షించిన రోజే లక్ష్యం నెరవేరుతుందని ఆయన అన్నారు.ఎవరెవరు ఈరోజు మొక్కలు నాటేరొ వాటి సంరక్షణ బాధ్యతను కూడా వారే తీసుకోవాలని ప్రిన్సిపాల్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బోటని అధ్యాపకులు లచ్చన్న, ఎన్ఎస్ఎస్ పిఓలు నాగబాబు, వై.విజయలక్ష్మి,అనిత కుమారి, ఐ కే సి కోఆర్డినేటర్ డాక్టర్ కొండబాబు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పుష్పరాజు, అధ్యాపకులు ఎల్ఎంఎస్ గణేష్,సుందరిరాని,రాజు,అప్పారావు, కామేశ్వరరావు,సోంబాబు,  సునీల్,అంబికా,హాస్టల్  వార్డెన్స్  బి.వైకుంఠం,జి.విజయ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం. అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం.ద




**అక్షర విజేత అరకులోయ.**
అరకులోయ పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం అన్నారు.స్వచ్ఛత సేవా కార్యక్రమాల్లో భాగంగా అరకులోయ పట్టణంలో మంగళ వారం ర్యాలీ మానవహారం కార్యక్రమం జరిగింది.స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నుండి నాలుగు రోడ్ల జంక్షన్ వరకు విద్యార్థులు,ప్రజా ప్రతినిధులు, అధికారులుతోభారీర్యాలీ మానవహారం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ముందుగా అందరితో ప్రతిజ్ఞ చేయించారు.మహాత్మ గాంధీజీ ఆశయాలను,లక్ష్యాలను చదివి వినిపించారు.పరిసరాల పరిశుభ్రత కోసం ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు.ప్రతీ ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతపై బాధ్యతయుతంగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ముందు మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.పరిశుభ్రత లేకపోతే అనేక రకాల ప్రాణాంతక వ్యాధుల బారిన పాల్పడే అవకాశం ఉంటుందని,కాబట్టి మనం ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు,అరకులోయ ఎంపీపీ ఉషారాణి,అరకులోయ మండల జెడ్పీటీసీ సభ్యురాలు శెట్టి రోషిణి,అరకులోయ మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు  సుమంజలి,రామన్న,ఎంపీడీవో వెంకటేష్,పెదలబుడు సర్పంచ్ దాసుబాబు, మాదాల సర్పంచ్ శ్రీనివాస్, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## హరికధకులు' పద్మశ్రీ ' కోట సచ్చిదానంద శాస్త్రికి నివాళి

**అక్షర విజేత విజయనగరం ప్రతినిధి::**
పద్మశ్రీ పురస్కార గ్రహీత కోట సచ్చిదానంద శాస్త్రి  నిన్న రాత్రి  శివైక్యం చెందారు. ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ పక్షాన, రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ సభ్యులు డాక్టర్ ఎ .గోపాలరావు, డాక్టర్ మండపాక రవి, ధవళ సర్వేశ్వర రావు, కాళ్ళ నిర్మల భాగవతారిణి, పూడిపెద్ది రాధాకృష్ణ శాస్త్రి, భాగవతుల వంశీకృష్ణ, బాలాజీ స్వామి, డాక్టర్ కందాళ ఆండాళ్ పద్మప్రియ ఒక ప్రకటనలో సంతాపం తెలియజేసారు.  శాస్త్రి  కథాశ్కెలి చలన చిత్రాన్ని తలపించేలా కథావిధానం హావభావాలు ఆపాత్రకు తగ్గ విధంగా ఆహూతులను రక్తికట్టించేవిధముగా భక్తజనహృదయాలను ఆనంద డోకికల్లో మైమరిచేవిధం గా చెప్పేవారనీ, అలాగే ప్రేక్షకులను మంత్రముగ్దులను చేసేవారనీ. హరికథ పితమహులు ఆదిభట్ల నారాయణదాసు ప్రసిస్య గణంలో కథ చెప్పటం లో వీరిది ఇక విభిన్న రీతి. వీరు లేనిలోటు ఆంధ్ర హరికథ ప్రపంచానికి తీరని లోటని, వారి ప్రతిభకు గుర్తింపుగా2023 లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ ఇచ్చి గౌరవించిందని తెలిపారు.



# స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో

# భాగస్వాములు కండి.జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**అక్షరవిజేత. నంద్యాల :**
భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వచ్ఛతహి సేవా కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 2 తేదీ వరకు నిర్వహించే స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారుమంగళవారం నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్సీ ఇషాక్ బాషా మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజలు, విద్యార్థులచే స్వచ్ఛతా హి ప్రతిజ్ఞ చేయించి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. మన చుట్టూ పరిసర ప్రాంతాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి తమ వంతు బాధ్యతగాస్వీకరించాలన్నారు. నీరు నిల్వ వున్న ప్రదేశాలను గుర్తించి వాటిని పరిశుభ్రం చేయడంతోపాటు మొక్కలు నాటి సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. ఇక్కడ చెత్త వెయ్యరాదన్న భావన అందరిలో కలిగేలాపరిశుభ్రంగా ఉంచాలన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలపై ప్రజల్లో విస్తృత అవగాహనతీసుకురావాలన్నారు. షాపింగ్ కాంప్లెక్సులు దుకాణాలు, రోడ్లపై చెత్త వేయడం ఇళ్లలోని చెత్తను శుభ్రపరిచి కాలువల్లో వేయడం మానుకోవాలని ఆమె తెలిపారు. రహదారులు, మురికి కాలువలు శుభ్రం చేసేందుకు పారిశుద్ధ్య సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తున్నారని వాళ్ళ ఆరోగ్య రక్షణకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. నంద్యాల జిల్లాను స్వచ్ఛ జిల్లాగా మార్పు చేసేందుకు ప్రజలు, విద్యార్థులు భాగస్వాములు కావాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. జిల్లాలో ప్రముఖ దేవాలయాలు ఎకో టూరిజం ప్రదేశాలు ఉన్నాయని. ప్రక్క రాష్ట్రాల నుంచి నంద్యాల జిల్లాకు వచ్చే సందర్శకులకు ఆహ్లాదం ఆనందంగా కలిగించేలా స్వచ్ఛతను పాటించాలని జిల్లా ప్రజలను కలెక్టర్ సూచించారు.













# డిజిటల్ అరెస్టు పేరుతో వచ్చే కాల్స్

# పట్ల అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**అక్షర విజేత విజయనగరం ప్రతినిధి:**
:డిజిటల్ అరెస్టు పేరుతో సైబరు మోసగాళ్ళు వీడియో కాల్స్ చేసి, మోసాలకు పాల్పడుతున్నారని, ఇటువంటి వారిపట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు జిల్లా ఎస్పీవకుల్ జిందల్ హెచ్చరించారు. ఈ తరహా కాల్స్, లింక్స్ మరియు వీడియో కాల్స్ తో సైబరు మోసగాళ్ళు ప్రజలకు ఉచ్చు వేస్తూ, వారిని భయపెట్టి, వారి నుండి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. సైబరు మోసగాళ్ళు ప్రజల మొబైల్స్‌కు ఫోను చేసి తాము ఫెడెక్స్ లేదా బ్లూ డాట్ కొరియర్స్ నుండి మాట్లాడుతున్నామని, చిరునామా, ఆధార్ నంబరు, ఫోను నంబరు వంటి కొంత సమాచారాన్ని ముందుగా మనకు తెలిపి, మనం బుక్ చేసిన కొరియర్ పార్సిల్లో నిషేదిత మాదక ద్రవ్యాలు, ఫేక్ పాస్ పోర్టు, బంగారం బిస్కెట్లు ఉన్నాయని, మనీ ల్యాండరింగుకు పాల్పడుతున్నట్లుగా గుర్తించామని మాదక ద్రవ్యాలనుథైవాన్, ఇరాన్, చైనా వంటి దేశాలకు పంపుతున్నారని నిర్ధారణ అయ్యిందని, కేసు కూడా నమోదయ్యిందని, విచారణ నిమిత్తం తాము సూచించిన సుదూర ప్రాంతానికి దర్యాప్తు నిమిత్తం రావాల్సి ఉంటుందన్న సమాచారం అందిస్తారన్నారు. అంతేకాకుండా, సదరు మోసగాళ్ళు ఈ కేసు దర్యాప్తు చేస్తున్న సిబిఐ లేదా టాస్క్ ఫోర్స్ లేదా పోలీసు అధికారులతో మాట్లాడాలని తెలిపి, వేరే వ్యక్తులకు ఫోను కనెక్ట్ చేస్తారన్నారు. తదుపరి సైబరు మోసగాళ్ళు తమను ఒక పోలీసు అధికారిగా లేదా సిబిఐ అధికారిగా లేదా ఒక ప్రత్యేక దర్యాప్తు సంస్థకు చెందిన వ్యక్తిగా తనను పరిచయం చేసుకొంటూ, తన గుర్తింపు కార్డుగా నకిలీ ఐడి కార్డును పంపి, బుక్ చేసిన పార్సిల్ లో మాదక ద్రవ్యాలు ఉన్నాయని, బంగారం, నకిలీ పాస్ పోర్టువంటి వస్తువులున్నాయని, కేసు కూడా నమోదయ్యిందని, దర్యాప్తు నిమిత్తం తమ వద్దకు రావాల్సి ఉంటుందని భయపెడతారన్నారు. తాము రాలేని పరిస్థితుల్లో ఉన్నామని చెబితే, ఆన్లైనులో కూడా దర్యాప్తుకు హాజరుకావచ్చునని, తమకు ఒక లింకు పంపుతున్నామని, వాటిపై క్లిక్ చేసి, స్కైప్ లో దర్యాప్తకు హాజరుకావాలని సూచిస్తారన్నారు. సైబరు మోసగాళ్ళ పంపిన లింకును క్లిక్ చేస్తే, తమ బ్యాంకు సేవింగు ఖాతాల్లోని నగదు చోరీకి గురవుతుందన్నారు. మరి కొన్నిసార్లు తమతో మాట్లాడిన వివరాలను ఎవ్వరికీ తెలపకుండా గోప్యంగా వుంచాలని చెప్పి, తమపై నమోదైన కేసులో సహాయం చేస్తామని, చర్యలు నిలిపేస్తామని నమ్మించి, తాము సూచించిన బ్యాంకు ఖాతాకు భారీగా నగదు పంపాలని కోరుతారన్నారు. తమ బ్యాంకు ఖాతాను రిజర్వు బ్యాంకు సహకారంతో పరిశీలించాల్సి ఉందని, వివరాలు సేకరించి, ఖాతాలో డబ్బును కాజేస్తారన్నారు.



ఫోన్లో వాట్సాప్, స్కైప్ వంటి యాప్ల ద్వారా వీడియోకాల్స్ చేసి సిబిఐ, కస్టమ్స్ మరియు పోలీసు అధికారిగా నమ్మించి, నకిలీ పత్రాలతో బెదిరించి, జైలు పేరు చెప్పి ప్రజల్ని భయపెట్టి అందినంత సొమ్మును తమ ఖాతాలకు జమ చేసుకుంటారని తెలిపారు.అదే విధంగా బిట్ కాయిన్ లేదా క్రిప్టో కరెన్సీ పేరుతో తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని ప్రజలను నమ్మించి, పెట్టుబడి పెట్టిన నగదుకు అధికంగా పెరిగినట్లుగా ఆన్లైనులో చూపుతారన్నారు. పెరిగిన సొమ్మును తీసుకోవాలని భావించే వారికి మార్జిన్ రూపంలో తిరిగి డబ్బులు కట్టాలని, లేకుంటే డబ్బులు ఇవ్వడం కుదరదని చెప్పి, ప్రజల నుండి డబ్బులు వసూలు చేసి, సైబరు నేరస్థులు మోసాలకు పాల్పడతారన్నారు. కావున, ప్రజలందరూ ఇటువంటి సైబరు మోసాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఫెడెక్స్, బ్లూడాట్ వంటి కొరియర్ సర్వీసులు, డిజిటల్ అరెస్టు, బిట్ కాయిన్ పేరుతో వచ్చే నకిలీ కాల్సును, వీడియో కాల్స్ నమ్మి, సైబరు మోసాలకు గురికావద్దన్నారు. ఈ తరహా సైబరు మోసగాళ్ల కాల్స్ కు భయపడాల్సిన పని లేదని, ఇటువంటి కాల్స్ కు ప్రజలెవ్వరూ స్పందించ వద్దని, ఆయా నంబర్ల నుండి వచ్చే కాల్స్ ను బ్లాక్ చేసి, సమాచారాన్ని స్థానిక పోలీసు స్టేషనుకు అందించాలన్నారు. సైబరు మోసగాళ్ళు వీడియో కాల్ విచారణ అంటే భయపడవద్దని, విచారణ చేస్తున్నామని చెప్పేవ్యక్తుల వివరాలు, సమాచారాన్ని నిర్భయంగా అడిగి తెలుసుకోవాలని, విచారణ నిమిత్తం అవసరమైతే పోలీసు స్టేషనులోనే కలుద్దామని తెలపాలన్నారు. మీ బ్యాంకు ఖాతా, పాస్పోర్టు, ఆధార్ కార్డు, మొబైల్కు వచ్చే ఒ.టి.పి.లను ఎవ్వరికీ చెప్పవద్దన్నారు. ఈ తరహా నేరాల్లో ఎవరైనా నగదును పోగొట్టు కొన్నట్లయితే 1930 కు రిపోర్టు చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



**అక్షర విజేత (విజయనగరం ప్రతినిధి):**
జిల్లాలోని డెంకాడ మండలం మోదవలస సమీపంలో మంగళవారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ప్రమాదంలో ఇద్దరు మృతిచెందారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు మృతుల వివరాలను వెల్లడిరచారు. విజయనగరం 1-టౌన్‌కు చెందిన నమ్మి మనోజ్ (27), తగరపువలసకు చెందిన అలమండ శ్యాంప్రసాద్ (33) తిరుమల వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను విజయనగరం జిల్లా ఆస్పత్రికి తరలించారు.

# పూర్తయిన ఇళ్లను పి.ఎం.ఏ.వై. లబ్దిదారులకు అందజేత



**అక్షర విజేత (విజయనగరం ప్రతినిధి):**
ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలు ఇళ్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సహాయం అందించేందుకు ఉద్దేశిస్తూ చేపట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 రెండో దశ పథకాన్ని భారత ప్రధానమంత్రినరేంద్రమోడి మంగళవారం ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా పథకం కింద ఇళ్ల మంజూరుకోసం మార్గదర్శకాలను విడుదల చేశారు.జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్సు ద్వారా జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, స్థానిక ఎమ్మెల్యే అదితి గజపతి పాల్గొన్నారు.అనంతరం నిర్మాణం పూర్తయిన ఇళ్లలో గృహప్రవేశ కార్యక్రమం కింది జిల్లాలో పి.ఎం.ఏ.వై.(గ్రామీణ్, అర్బన్) కింద నిర్మాణం పూర్తయిన ఇళ్ల లబ్దిదారులకు తాళం చెవులను ఎమ్మెల్యే అదితి గజపతి, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ అందజేశారు. జిల్లాలో పి.ఎం.ఏ.వై. కింద 1661 ఇళ్లను గత ఆరు నెలల్లో పూర్తిచేయడం జరిగిందని వారందరికీ నేడు ఇళ్ల తాళాలను అందజేసినట్టు గృహనిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరక్టర్ వి.శ్రీనివాసరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడ్కో ఇ.ఇ. జ్యోతి, మెప్మా పి.డి. సుధాకర్, ఇ.పి.డి.సి.ఎల్. సంస్థ ఎస్.ఇ. లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్ దినోత్సవంలో చురుగ్గా...

## ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి

**అక్షర విజేత (విజయనగరం ప్రతినిధి)**
స్వచ్ఛ భారత్ దినోత్సవం సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుండి అక్టోబరు 2వ తేదీ వరకు 15 రోజుల పాటు నిర్వహిస్తున్న "స్వచ్ఛతా హీ సేవా-2024" కార్యక్రమంలో భాగంగా మంగళవారం విజయనగరం పట్టణం అయ్యకొనేరు గట్టు వద్ద నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, క్రీడాకారులు, వివిధ ప్రజా సంఘాలుమహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సుమారు 25 ఎకరాల విస్తీర్ణం గల అయ్యకోనేరు చుట్టూ మానవహారం గా ఏర్పడి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేసారు. అనంతరం అయ్యకోనేరు పరిసరాలను పరిశుభ్రత చేసిన శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు మానవహారంగా ఏర్పడిన వారికి అభివాదం చేస్తూ అయ్యకోనేరు చుట్టూ పర్యటించారు. అనంతరం "స్వచ్ఛతా హీ సేవా-2024" కార్యక్రమంలో భాగంగా జొన్నవలస గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు మరియు ప్రభుత్వం వారు బడి పిల్లలుకు కోసం నిర్వహించే జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా

# స్వీకరించాలి. ప్రిన్సిపాల్ భరత్ కుమార్ నాయక్

**అక్షర విజేత అరకులోయ.**
అరకులోయ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల బోటని విభాగం,జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మంగళవారం డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం చురుగ్గా జరిగింది.పర్యావరణ పరిరక్షణలో భాగంగా అలంకరణ మొక్కలు అరేకేసి ఫ్యామిలీకి చెందిన మొక్కలు అలాగే బోగన్ విలియ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు . ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు కలిసి కళాశాల ఆవరణలో 20 మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కే భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యార్థులు నిరంతరం మొక్కలు నాటుతూ వాటిని రక్షించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు . మొక్కలు నాటడంతో బాధ్యత తీరిపోదని వాటిని సంరక్షించిన రోజే లక్ష్యం నెరవేరుతుందని ఆయన అన్నారు.ఎవరెవరు ఈరోజు మొక్కలు నాటేరో వాటి సంరక్షణ బాధ్యతను కూడా వారే తీసుకోవాలని ప్రిన్సిపాల్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బోటని అధ్యాపకులు లచ్చన్న, ఎన్ఎస్ఎస్ పిఓలు నాగబాబు, వై.విజయలక్ష్మి,అనిత కుమారి, ఐ కే సి కోఆర్డినేటర్ డాక్టర్ కొండబాబు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్



కె.పుష్పరాజు, అధ్యాపకులు ఎల్ఎంఎస్ గణేష్,సుందరిరాని,రాజు,అప్పారావు, కామేశ్వరరావు,సోంబాబు, సునీల్,అంబికా,హాస్టల్ వార్డెన్స్ బి.వైకుంఠం,జి.విజయ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నదేవరపేట వినాయక చవితి ఉత్సవాలు

# శ్రీ లక్ష్మీ గణపతి వినాయక చవితి నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో







**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం అన్నదేవరపేట లో శ్రీ లక్ష్మీ గణపతి వినాయక కమిటి వారు నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలు 9 రోజులు అత్యంత ఘనంగా నిర్వహించారు. మంగళవారం 11 వ రోజున వినాయకుడిని నిమజ్జనం కార్యక్రమం లో కుల మతాలకు, ప్రాంతాలకు అతీతంగా గ్రామ ప్రజలు వినాయక చవితి నిమజ్జన కార్యక్రమంలో, గ్రామస్తులు, గ్రామ, పెద్దలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.. ఊరేగింపు రథం ముందు భాగంలో ఏనుగులు, పులులు, వెనుక భాగంలో అభయ ఆంజనేయుడు ఆశీస్సులతో కూడిన రథంలో వినాయకుని ప్రత్యేకంగా ముస్తాబు చేశారు . ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది బాణాసంచాలు , బుట్ట బొమ్మలు , తిన్మార్లు , డాన్సులతో గ్రామమంతా ఈ వినాయకుడిని ఊరేగిస్తూ ఘనంగా పుర విధుల్లో ఉత్సాహంగా ప్రతి వీధిలో ఈ ఊరేగింపు కార్యక్రమాన్ని. శ్రీ లక్ష్మీ గణపతి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈనెల 19వ తేదీ గురువారం నాడు భక్తులకు, గ్రామ ప్రజలకు, గ్రామ పెద్దలకు భారీ అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశామని శ్రీ లక్ష్మీ గణపతి వినాయక ఉత్సవ కమిటీ తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సమస్యల ప్రస్తావనలేని మండల సర్వసభ్య సమావేశం

**అక్షర విజేత అరకులోయ.**
అరకులోయ అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండల సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు రంజుపల్లి ఉషారాణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల వివిధ శాఖల అధికారులు,ఎంపీటీసీ సభ్యులు,పలు పంచాయతీల సర్పంచులు పాల్గొన్నప్పటికీ సమస్యలపై ఎటువంటి ప్రస్తావన లేకపోవడం మండల ప్రజలను తీవ్ర నిరాసాని స్పృహలకు గురిచేసింది.సర్వసభ్య సమావేశాలులోను మాత్రమే ప్రజాప్రతినిధులు తమ తమ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రజా సమస్యలపై ప్రస్తావించడం జరుగుతుంది.అలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పలు శాఖల అధికారులను కూడా నిలదీయడం జరుగుతుంది. సర్వసభ్య సమావేశాల్లో సమస్యలపై చర్చను లేవదీస్తే సంబంధిత అధికారులు ఆయా సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కారానికి కృషి చేస్తారన్న నమ్మకంతోనే ప్రతి మూడు నెలలకు అవకాశం లేకపోతే ఆరు నెలలకు మండల సర్వసభ్య సమావేశాలు నిర్వహిస్తూ ఉంటారు.అయితే అరకులోయ మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన సర్వ సభ్య సమావేశం అత్యంత సాధ సీదాగా జరిగింది. మండలంలోని పలు పంచాయతీలకు చెందిన సర్పంచులు సమావేశంలో పాల్గొన్న ప్పటికి వారు తమ పంచాయతీ పరిధిలోని సమస్యలపై సమావేశంలో చర్చించకపోవడంపై ఆయా పంచాయతీల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మాదల పంచాయతీ సర్పంచ్ శ్రీనివాసరావు మాత్రమే తమ పంచాయతీ పరిధిలోని గ్రామాల సమస్యలపై కొంతమేరకు ప్రస్తావించడం జరిగింది.ఇక ఒకరిద్దరి సర్పంచులు ఏదో నామమాత్రంకి కొన్ని సమస్యలపై ప్రస్తావించినప్పటికీ అవి చిత్తశుద్ధితో ప్రస్తావించినట్లు కనిపించలేదని గిరిజనులు చెప్పుకుంటున్నారు.ఇక శాసనసభ్యులు రేగం మధ్యలింగం సర్వసభ్య సమావేశంలో పూర్తిస్థాయిలో అధికారులంతా పాల్గొనాలని అన్ని శాఖల అధికారులు హాజరైతేనే ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. కొన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సర్వసభ్య సమావేశాలకు చిందిస్తాయి సిబ్బందిని పంపిస్తూ దుమ్మ కొడుతుండడం విచారకరమన్నారు.ఎప్పుడు సర్వసభ్య సమావేశాలు జరిగిన పూర్తిస్థాయి సమాచారంతో అధికారులు హాజరు కావాలని ప్రజాప్రతినిధులు అడిగే ప్రశ్నలు కు సమాధానాలు చెప్పే విధంగా నివేదికలు సిద్ధం చేసుకుని రావాలని ఆయన కోరారు.కాగా మండల సర్వసభ్య సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు మౌనంగా ఉండి పోవడం వెనుక అనేక అనుమానాలు ఇక్కడ వ్యక్తం అవుతున్నాయి.మౌనంగా ఉన్న ప్రజాప్రతినిధులకు అరకు లోయలో అధికారులతో లోపాయికార ఒప్పందాలు ఉండి ఉండవచ్చు అన్న కథనాలు ఇక్కడ వినిపిస్తున్నాయి. అటువంటి వ లనే కొంతమంది ప్రజాప్రతినిధులు సర్వసభ్య సమావేశంలో నిమ్మకనీరెత్తినట్లు తమకేమీ పట్టనట్లు ఉండిపోయారనే విమర్శ కూడా ఇక్కడ వినిపిస్తున్నాయి. సమస్యలపై పెద్దగా ప్రస్తావన లేకపోయినా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మాత్రం సర్వసభ్య సమావేశ తీర్మానాలకు అనుగుణంగా నివేదిక సిద్ధం చేసుకోవడం జరిగింది. భవిష్యత్తులో జరిగే సర్వసభ్య సమావేశాలలోనైన మండల సమస్యలపై ప్రశ్నించి వాటి పరిష్కారానికి కృషి చేస్తే రాబోయే రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలంతా ప్రజలంతా తిరిగి గెలిపించడం జరుగుతుందని లేని పక్షంలో తిరస్కరించడం జరుగుతుందని మండల ప్రజలు అంటున్నారు.







## శాంతి భద్రత పరిరక్షణకు పకడ్బందీ చర్యలు.....

# సిఐ చెన్నకేశవరావు

**అక్షర విజేత కోటనందూరు.**
సమర్థవంతమైన అధికార్లు అసాంఘిక శక్తులపై ఉక్కు పాదం మోపుతున్నారు. తుని నియోజకవర్గంలో అక్రమార్కుల భారతం పడుతున్నారు.శాంతి భద్రత పరిరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు.గణేష్ నిమజ్జనంలో ఉత్సవ కమిటీల పప్పులు ఉడకలేదు.అధికార పక్షందఅధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడంతో పోలీసులు యంత్రాంగం పకడ్బందీగా చర్యలకు ఉపక్రమిస్తున్నారు.తుని రూరల్ సర్కిల్ పరిధిలో సీఐ చెన్నకేశవరావు ఎక్కడా జూదం,కోడిపందాలు, అశ్లీల ప్రదర్శనలు లేకుండా కట్టడి చేయడంలో సఫలీకృతులయ్యారు.




# హింసలు భరించలేక ఆత్మహత్య



**అక్షర విజేత విజయనగరం**
ప్రతినిధి:సహజీవనం చేస్తున్న వ్యక్తి పెడుతున్న టార్చర్ భరించలేక రామ నారాయణం వద్ద ఒక అపార్ట్మెంట్‌లో మహిళ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిరది. సాలూ రులో అగ్రికల్చర్ ఏఈఓగా పనిచ ేస్తున్న రెడ్డి హైమావతి (34) నల్లగోపితో సహ జీవనం చేస్తోంది. గోపీ నిత్యం అను మానిస్తూ ఆమెను పలు రకాలుగా హింసించేవారడని తెలిసింది. నిత్యం టార్చర్ అతను పెట్టే భరించలేక ఇంట్లోనే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై అశోక్ కుమార్ వివరాలు అందించారు.

## గౌరీపట్నం పిహెచ్సి పరిధిలో 3771

## మందికి నులి పరుగులు నివారణ మాత్రలుపంపిణీ

## సి హెచ్ ఓ ఆబోతు శ్రీకృష్ణుడు

**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం గౌరీపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గౌరిపట్నం పరిధిలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా , పిహెచ్సిలో పరిధిలోగల 21 పాఠశాలలలో , 20 అంగన్వాడీ కేంద్రాలలో ఒకటి నుండి పది సంవత్సరాల బాల బాలికలు4,093 మంది ఉన్నారని మంగళవారం 3,771 మందికి ఆల్బంజోల్ 400 బిళ్ళలు పంపిణీ చేసినట్లు ఏ. శ్రీకృష్ణుడు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్ బి ఎస్ కే నోడల్ అధికారి డాక్టర్ హరిచంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. వి .అశోక్ వర్ధన్,కె జె ఎం జెస్సి, హెల్త్ విజిటర్, ఎం.ఎల్ హెచ్ పి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీకార్యకర్తలు,ఉపాద్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు అని సిహెచ్ఓ. ఏ శ్రీకృష్ణుడు తెలిపారు .



## యాదవోలు పీహెచ్సీ పరిధిలో విద్యార్థులకు

## నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

**అక్షర విజేత, దేవరపల్లి**





తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం యాదవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 27 అంగన్వాడీ కేంద్రాలు, 15 ప్రభుత్వ పాఠశాలలో, ఐదు ప్రైవేటు పాఠశాలలు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం. నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశామని సి హెచ్ ఓ, ఈ పద్మ కుమారి తెలిపారు. ఒకటి నుండి 19 సంవత్సరాల వయసుగల బాలబాలికులు ఆల్బండోజోలం మాత్రలను నమిలి మింగడం వలన. రక్తహీనత, ఆకలి మందగించడం, తలనొప్పి, వాంతులు, విరేచనాలు, శరీరంపై దద్దుర్లు రాకుండా ఉంటాయని తెలిపారు. ప్రతి విద్యార్థి ఆరు నెలలకు ఒకసారి ఈ మాటలను వేసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 5600 మంది విద్యార్థులు ఉండగా. 5370 మంది విద్యార్థులకు ఈ మాత్రలను పంపిణీ చేసినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో. ఆరోగ్య సిబ్బంది.. తాడిచెర్ల నాగరాజు, హెల్త్ ఎడ్యుకేటర్. డి సంజీవ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి

## లారీ బ్రేకులు ఫెయిల్ అయి వెనక్కి దూసుకు వచ్చిన లారీ

## రోడ్డు పక్కన నిద్రిస్తున్న వ్యక్తిపై లారీ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి

## కేసు దర్యాప్తు చేస్తున్న దేవరపల్లి పోలీసులు

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం గౌరీపట్నం గ్రామంలో గౌరీపట్నం నిర్మలగిరి మాత ఆలయం వద్ద లారీ బ్రేక్ ఫెయిల్యూర్ అయి వేగంగా వెనక్కి దూసుకు వచ్చిన లారీ.రోడ్డు పక్కన నిద్రిస్తున్న గౌరీపట్నం గ్రామానికి చెందిన తారే అప్పారావు(45) సంవత్సరాలు అతని మీద నుంచి లారీ వెళ్లడంతోసంఘటన స్థలంలోని మృతి. మృతుడికి. ఒక కుమారుడు, కుమార్తె కలరు గౌరీపట్నం గ్రామంలో నివసిస్తూ కూలి పనులకు వెళుతుంటాడని తెలిపారు. సంఘటన ప్రాంతానికి దేవరపల్లి ఎస్సై వి. సుబ్రహ్మణ్యం సిబ్బంది చేరుకుని. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# సమస్యల ప్రస్తావనలేని మండల సర్వసభ్య సమావేశం

**అక్షర విజేత అరకులోయ.**

అరకులోయ అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండల సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు రంజుపల్లి ఉషారాణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల వివిధ శాఖల అధికారులు,ఎంపీటీసీ సభ్యులు,పలు పంచాయతీల సర్పంచులు పాల్గొన్నప్పటికీ సమస్యలపై ఎటువంటి ప్రస్తావన లేకపోవడం మండల ప్రజలను తీవ్ర నిరాసాని స్పృహలకు గురిచేసింది.సర్వసభ్య సమావేశాలులోను మాత్రమే ప్రజాప్రతినిధులు తమ తమ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రజా సమస్యలపై ప్రస్తావించడం జరుగుతుంది.అలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పలు శాఖల అధికారులను కూడా నిలదీయడం జరుగుతుంది. సర్వసభ్య సమావేశాల్లో సమస్యలపై చర్చను లేవదీస్తే సంబంధిత అధికారులు ఆయా సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కారానికి కృషి చేస్తారన్న నమ్మకంతోనే ప్రతి మూడు నెలలకు అవకాశం లేకపోతే ఆరు నెలలకు మండల సర్వసభ్య సమావేశాలు నిర్వహిస్తూ ఉంటారు.అయితే అరకులోయ మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన సర్వ సభ్య సమావేశం అత్యంత సాధ సీదాగా జరిగింది. మండలంలోని పలు పంచాయతీలకు చెందిన సర్పంచులు సమావేశంలో పాల్గొన్నప్పటికి వారు తమ పంచాయతీ పరిధిలోని సమస్యలపై సమావేశంలో చర్చించకపోవడంపై ఆయా పంచాయతీల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మాదల పంచాయతీ సర్పంచ్ శ్రీనివాసరావు మాత్రమే తమ పంచాయతీ పరిధిలోని గ్రామాల సమస్యలపై కొంతమేరకు ప్రస్తావించడం జరిగింది.ఇక ఒకరిద్దరి సర్పంచులు ఏదో నామమాత్రంకి కొన్ని సమస్యలపై ప్రస్తావించినప్పటికీ అవి చిత్తశుద్ధితో ప్రస్తావించినట్లు కనిపించలేదని గిరిజనులు చెప్పుకుంటున్నారు.ఇక శాసనసభ్యులు రేగం మధ్యలింగం సర్వసభ్య సమావేశంలో పూర్తిస్థాయిలో అధికారులంతా పాల్గొనాలని అన్ని శాఖల అధికారులు హాజరైతేనే ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. కొన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సర్వసభ్య సమావేశాలకు చిందిస్తాయి సిబ్బందిని పంపిస్తూ దుమ్మ కొడుతుండడం విచారకరమన్నారు.ఎప్పుడు సర్వసభ్య సమావేశాలు జరిగిన పూర్తిస్థాయి సమాచారంతో అధికారులు హాజరు కావాలని ప్రజాప్రతినిధులు అడిగే ప్రశ్నలు కు సమాధానాలు చెప్పే విధంగా నివేదికలు సిద్ధం చేసుకుని రావాలని ఆయన కోరారు.కాగా మండల సర్వసభ్య సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు మౌనంగా ఉండి పోవడం వెనుక అనేక అనుమానాలు ఇక్కడ వ్యక్తం అవుతున్నాయి.మౌనంగా ఉన్న ప్రజాప్రతినిధులకు అరకు లోయలో అధికారులతో లోపాయికార ఒప్పందాలు ఉండి ఉండవచ్చు అన్న కథనాలు ఇక్కడ వినిపిస్తున్నాయి. అటువంటి వ లనే కొంతమంది ప్రజాప్రతినిధులు సర్వసభ్య సమావేశంలో నిమ్మకనీరెత్తినట్లు తమకేమీ పట్టనట్లు ఉండిపోయారనే విమర్శ కూడా ఇక్కడ వినిపిస్తున్నాయి. సమస్యలపై పెద్దగా ప్రస్తావన లేకపోయినా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మాత్రం సర్వసభ్య సమావేశ తీర్మానాలకు అనుగుణంగా నివేదిక సిద్ధం చేసుకోవడం జరిగింది. భవిష్యత్తులో జరిగే సర్వసభ్య సమావేశాలలోనైన మండల సమస్యలపై ప్రశ్నించి వాటి పరిష్కారానికి కృషి చేస్తే రాబోయే రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలంతా ప్రజలంతా తిరిగి గెలిపించడం జరుగుతుందని లేని పక్షంలో తిరస్కరించడం జరుగుతుందని మండల ప్రజలు అంటున్నారు.







## వరద బాధితుల సహాయార్థం 49,999 రూపాయలు

# సీఎం రిలీఫ్ ఫండ్ కు పంపిన ఉప్పర సంఘం నాయకులు






**అక్షరవిజేత. నంద్యాల :**

నంద్యాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పిలుపుమేరకు నంద్యాల జిల్లా భగీరథ నగర ఉప్పర సంఘం జిల్లా అధ్యక్షులు ఉప్పరి సురేష్ కుమార్ జిల్లా ట్రెజరర గాజుల పల్లె శ్రీనివాసులు మరియు సంఘం నాయకులు అందరి కృషితో వరద బాధితుల సహాయార్థం 49,999 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది . ఈ నగదును ఆంధ్రప్రదేశ్ సీఎం రిలీఫ్ ఫండ్ కు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్బిఐ బ్యాంక్ ద్వారా నగదును జమ చేయడం జరిగిందని ఆ జమ చేసిన ఓచర్ ను నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ భగీరథ నగర ఉప్పర సంఘం నాయకులు తమ వంతు ఆర్థిక సహాయం వరద బాధితులకు చేయడం చాలా సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరు ఇలాగే ముందుకు వచ్చి తమ వంతు వరద బాధితుల కోసం సహాయ పడాలని పిలుపునిచ్చారు.

## శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం

**అక్షరవిజేత, శ్రీశైలం :**



శ్రీశైల క్షేత్రం లోక కల్యాణం కోసం మంగళవారం ఉదయం ఆలయ ప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి కుమారస్వామి వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది.అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము,అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేయబడ్డాయి.సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె,నెయ్యి, కొబ్బరినీళ్లు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## రాష్ట్రంలో మొదటి జనరిక్ కార్డు

## మెడిసిన్ స్టోర్ ను ప్రారంభోత్సవం చేసిన:-

### నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు

**అక్షర విజేత చిలకలూరిపేట**

చిలకలూరిపేట పట్టణంలోని కళామందిర్ సెంటర్‌లో గౌరి శంకర్ టెంట్‌హౌస్ ఎదురుగా నూతనంగా ఏర్పాటుచేసిన జనరిక్ కార్ట్ మెడిసిన స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు,నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవిందబాబు జనసేన తోట రాజ రమేష్, విచ్చేశారు. వారికి స్టోర్ నిర్వాహకులు దాసరి ప్రతాప్, గుంజి రాజేష్ ఘన స్వాగతం పలికారు. తదనంతరం ఎమ్మెల్యే అరవింద్ బాబు రిబ్బన్ కట్ చేసి జనరిక్ కార్ట్ మెడిసిన్ స్టోర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద్ బాబు మాట్లాడుతూ అన్ని మెడికల్ షాపులకంటే ఇక్కడ ప్రతి మెడిసిన్ మీద 70 శాతం డిస్కౌంట్ తో మందులు అందించడం జరుగుందన్నారు. చిలకలూరిపేట ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే స్టోర్ నిర్వాహకులు దాసరి ప్రతాప్, గుంజి రాజేష్ లకు ఎమ్మెల్యే అరవింద్ బాబు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్టోర్ నిర్వాహకులు గుంజి రాజేష్, దాసరి ప్రతాప్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే చిలకలూరిపేటలో మొట్టమొదటి జనరిక్ కార్డ్ మెడికల్ షాపులు ప్రారంభోత్సవం జరిగిందని, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ జిల్లాలోనైనా ఏ ఊరిలో నైనా లేక ఏ పట్టణంలోనైనా జనరి కార్ట్ మెడికల్ షాపుని ఫ్రాంచైజీగా తీసుకొని ఓపెన్ చేసే ఔత్సాహికులకు ఈ క్రింది ఉన్న నెంబర్లను సంప్రదించవలసిందిగా కోరుచున్నాము అని తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు తోట రాజ రమేష్, డాక్టర్ చదలవాడ కృష్ణమోహన్, డాక్టర్ యండమూరి నిఖిలేష్, దాసరి శ్రీనివాసరావు, దాసరి ఈశ్వరరావు, అబ్దుల్లా బకరన్, నక్క శ్రీనివాసరావు, కోడూరు రాజేష్, నియోజకవర్గంలోని ఆర్ఎంపీలు, పట్టణ ప్రముఖులు, వైద్యులు, టీడీపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు. కాంటాక్ట్ నెంబర్:- 9966612397, 7406125677.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## ఎంపీడీవో పి ప్రభాకర్ రావు

**అక్షర విజేత, దేవరపల్లి**

స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో భాగంగా దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామపంచాయతీ నందు సర్పంచ్ కడిమి వీర కుమారి వారి అధ్యక్షతన గ్రామమునందు స్వచ్ఛత హి సేవా కార్యక్రమం చేయడమైనది సదరు కార్యక్రమంలో ఈరోజు విద్యార్థులచే మరియు సచివాలయ సిబ్బంది వార్డు సభ్యులు మరియు ఎనర్జీ సిబ్బంది చే. మానవహారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రభాకర్ రావు మరియు వార్డు సభ్యులు కైరం అప్పారావు పచ్చ రాంగోపాల్ మరియు టిడిపి నాయకులు ఉప్పులూరి రాము పంచాయతీ కార్యదర్శి రవి కిషోర్ పాల్గొన్నారు



# హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం





**అక్షర విజేత గుంటూరు**
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆ దేశాలు మేరకు గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారం తో ( దిశ ) చైల్డ్ ఫండ్ ఇండియా -లింక్ వర్కర్ స్కీమ్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మీకు తెలుసా అనే కార్యక్రమం ద్వారా ఈ రోజు చేబ్రోలు మండల కేంద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు విద్యార్థులకు మీకు తెలుసా ? అనే కార్యక్రమం ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది
ఈ కార్యక్రమలో జోనల్ సూపర్వైజర్ బి నాగేశ్వరరావు మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని ఇది కేవలం సురక్షితం కానీ లైంగిక సంబంధాలు వలన కలుషితమైన సూదులు సిరంజీ వలన కలుషితమైన రక్తమార్పిడి వలన మరియు హెచ్ఐవితో ఉన్నటువంటి తల్లి నుండి పుట్టబోయో బిడ్డకు వస్తుందని ప్రతి ఒక్కరు హెచ్ఐవి పట్ల అప్రమత్తంగా ఉండాలని అదే విధంగా హెచ్ఐవి ఎయిడ్స్ వారి పట్ల ప్రేమ ఆప్యాయత కలిగి ఉండాలని వారికి మనోధైర్యం కలిగించాలని అదేవిధంగా నివారణలో భాగంగా ప్రతి ఒక్కరూ ఏ బి సి వ్యూహం అనుసరించాలని సూచించారు హెచ్ఐవి ఎయిడ్స్ పై ఏమైనా సందేహాలు సలహాలు కొరకు 1097 టోల్ ఫ్రీ నెంబర్ సంప్రదించవలసినదిగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళశాల ప్రిన్సిపల్ పి శ్రీదేవి కళాశాల సిబ%శీ%ద్ది హనుమంత్ రాజ్ యన్ ఎన్ఎస్ఎస్ విభాగ సిబ్బంది పి శ్రీనివాసులు పాల్గొన్నారు అనంతరం సి ఎల్ డబ్ల్యు గాయత్రి హెచ్ఐవి ఎయిడ్స్ పై కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది

## రాయలం తోట వారి సెంటర్ నందు
# శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం వారిచే ఏర్పాటు
## చేసిన అఖండ అన్న సమారా ధనలో పాల్గొన్నా ఎమ్మెల్యే ...

- అన్ని దానముల కన్నా అన్నదానం గొప్పది...

- స్థానిక శాసనసభ్యులు పులపర్తి రామాంజనే యులు(అంజిబాబు)...

**అక్షరవిజేత,భీమవరం**
: పశ్చిమగోదావరి జిల్లా భీమవరం రెండవ పట్టణ పరిధిలో గల రాయలం తోట వారి సెంటర్ నందు శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం వారిచే శ్రీ విగ్నేశ్వరస్వామి స్వామి వారి అఖండ అన్న సమారాధన ను స్థానిక భీమవరం శాసన సభ్యులు పులపర్తి రామాంజ నేయులు(అంజి బాబు) ప్రారంభించినారు. వీరికి ఆలయ కమిటీ ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు ఆలయ ప్రధానార్చకులు ఆర్.సోమ సుందరం వీరికి పూజలు నిర్వహించినారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరావు, తోట నాగు చినిమిల్లి.శేషు, నారా సూర్యనారాయణ, తోట శ్రీనివాస్ ,తోట మాణిక్యా లరావు ,గంట వీర రాఘవులు కమిటీ సభ్యులు ,కూటమి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.







# జనసేన నిబంధనలు మిరితే సస్పెండే -ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**అక్షర విజేత జీలుగుమిల్లి :**
జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సిఎం కె. పవన్ కళ్యాణ్ సిద్ధాంతలకు, అభిప్రాయాలకు, ఆశయాలకు,అనుగుణంగా జనాసైనికులు ఉండాలనిదే అయన ఆజ్ఞ,పార్టీ ఆదేశాలకు ఎవరు విరుద్ధంగా వ్యవహరించిన క్రమశిక్షణ చర్యలు ఉంటాయి. ఈ క్రమంలో జీలుగుమిల్లి మండల ప్రధాన కార్యదర్శి విరంకి వెంకటేశ్వరావు ప్రవర్తన జనసేన పార్టీ నియమ నిబంధనలకు విరుద్దంగా ఉండటంతో పలు మార్లు స్థానిక పార్టీ పెద్దలు హెచ్చరించారు అయినా కానీ అయన ప్రవర్తన మార్చుకోలేదు కనుక క్రమశిక్షణ చర్యల్లో భాగంగా వీరంకి వెంకటేశ్వరావును పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లుగా స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలియపరిచారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని జనాసైనికులు అందరు పార్టీ నియమానిబంధానలను అనుసరిస్తూ, పార్టీ పురోగతికి పాటుపడాలని ఎట్టి పరిస్థితుల్లో జనసేన పార్టీ ఆశయాలకు విరుద్దంగా ప్రవర్తించ వద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమాణుగు రవికుమార్, మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామి సాంఘీక సంక్షేమ
# శాఖామాత్యులు,సచివాలయం,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**అక్షర విజేత వెలగపూడి:**
కర్నూలు జిల్లా,పెద్దకడుబూరు మండలం,కల్లుకుంట గ్రామంలో మాదిగ కులానికి చెందిన సప్పొగు గోవిందమ్మను బలవంతంగా ఎత్తుకెళ్లి, బట్టలూడదీసి, కరెంట్ స్థంభానికి కట్టేసి కొట్టిన, అడ్డుకున్న పోలీసులపై కూడా దౌర్జన్యం చేసిన అధిపత్య కులాలందరి పై కేసు నమోదు చేయించి, వెంటనే అరెస్టు చేయడంతో పాటు, జిల్లాలో దళితులపై జరుగుతున్న దారుణాల పైన ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి.
ఘటన పూర్వ రంగం : కర్నూలు జిల్లా, పెద్దకడుబూరు మండలం, కల్లకుంట గ్రామంలో 2023 ఫిబ్రవరి 14 న మాదిగ కులానికి చెందిన ఈరన్న, చాకలి కులానికి చెందిన నాగలక్ష్మి లు ప్రేమించుకుని ఎమ్మిగనూరులో పెళ్లి చేసుకున్నారు. కులాంతర వివాహాన్ని జీర్ణించుకోవాలని గ్రామంలోని కొద్దీ మంది కులాల పెద్దలు వారి కుటుంబం పట్ల దురుసుగా ప్రవర్తించడమే కాకుండా, గ్రామం లో బాదితులకు అండగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు, విజయ్ కుమార్ ల ఇండ్ల పై దాడి చేశారు. దానితో గ్రామంలో ఉన్న ఈరన్న తల్లి గోవిందమ్మ ప్రాణ భయంతో పోలీసులను ఆశ్రయించింది. అమ్మాయి తల్లిదండ్రులతో పాటు గ్రామంలోని కులాల పెద్దలను ఆహ్వానించిన పోలీసులు వారి సమక్షంలోనే పంచాయతీ చేసి, సంతకాలు తీసుకుని పంపారు. అయితే ఇక్కడ అమ్మాయి తల్లిదండ్రుల వైపు నుండి మాట్లాడుతూ మాకు మా అమ్మాయి తో ఎలాంటి సంబంధం లేదు ఆమె చనిపోయింది అనుకుంటాము అనగా, గ్రామంలోని ఇతర కులాలు మాత్రం అందుకు ఒప్పుకోకుండా, కులాంతర వివాహం చేసుకున్న నాగలక్ష్మి వంటిపై అప్పటికే ఉన్న నగలను ఇప్పించుకోవడంతోపాటు పెళ్లి చేసుకున్న వాళ్లను ఆరు నెలల పాటు, ఈరన్న తల్లిని నెలపాటు గ్రామ బహిష్కరణ చేశారు. భర్త చనిపోయిన గోవిందమ్మ తనకున్న మరో కుమారుడు రాజు ను తీసుకుని ఎమ్మిగనూరులో బతికీడుస్తూ వస్తోంది. ఘటన జరిగిన నెల రోజుల అనంతరం పోలీసుల సమక్షంలోనే గ్రామానికి వెళ్లిన మాదిగ గోవిందమ్మను అమ్మాయి తల్లిదండ్రులు గాని, బంధువులు గాని ఎవరూ ఏమీ అనలేదు. అయితే ఎవరు మాట్లాడకపోవడంతో అక్కడ ఒక్క రోజు మాత్రమే ఉండి తనకు రావాల్సిన పెన్షన్ తీసుకుని ఎమ్మిగనూరుకు వచ్చేది. గ్రామంలో బీసీలు దళితుల పట్ల బలమైన కుల వివక్షత, అంటరానితనాన్ని చూపుతూ వచ్చారు. ఆర్థిక స్థైర్యం, ఐక్యత లేని దళితులు భరించడం తప్ప ఎలాంటి ప్రతిఘటించే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలోనే గ్రామంలో అప్పటికే తన వ్యక్తిగత కారణాల రీత్యా ఎస్సీలు అంటేనే ద్వేషం పెంచుకున్న తెలుగు కృష్ణమూర్తి, కులాధిపత్యం చెలాయించే బోయ చిలకలడోన లక్ష్మన్నలు ఎలాగైనా సరే కులాంతర వివాహం చేసుకున్న ఈరన్న కుటుంబం నుండి డబ్బులు కట్టించి, మిగిలిన వాళ్లు బీసీలు అంటే భయపడే విధంగా వారి పరువు తీయాలనే కసితోనే పథకం ప్రకారం ఘటనకు కారణమయ్యారు.
ఘటన వివరాలు: 2024 సెప్టెంబర్ 12న కల్లకుంట గ్రామంలో తనకున్న పొలాన్ని సాగు చేసుకుందామని, పంట నష్ట పరిహారానికి సంబందించి తంబ్ వేయడానికి గ్రామానికి వచ్చిన గోవిందమ్మను రాత్రి 7 గంటల సమయంలో ఇంట్లో వంట చేసుకుంటూ ఉండగా, గ్రామంలో కుల అహంకారంతో పెత్తనం చెలాయించే అసాంఘిక ఆధిపత్య శక్తులు అయిన
కుటుంబ సభ్యులను, చాకలి కులస్థులను రెచ్చగొట్టడం తో పాటు గోవిందమ్మ పై దాడి చేయకపోతే మిమ్మల్ని కూడా వెలేస్తాం అని భయపెట్టడంతో అప్పటికే వారు వేసుకున్న పథకం ప్రకారం ఇంట్లో ఒంటరిగా వంట చేస్తూ, ఫోన్ మాట్లాడుతూ బయటికి వచ్చి కూర్చున్న మాదిగ గోవిందమ్మను పై చెప్పిన ఆధిపత్య వర్గాలతో పాటు అమ్మాయి బంధువులు నిర్బందంగా బయటికి ఈడ్చుకుని వచ్చారు. పథకం ప్రకారమే గ్రామంలో లైన్ మెన్ గా పనిచేసే వీరేష్ ఆ పని తాను చేయకుండా మరో బదులు మనిషి బోయ హరికృష్ణ తో పని చేయిస్తుండటాన్ని ఆసరా చేసుకున్న ఆధిపత్య వర్గాలు, అతనితో మాట్లాడుకుని మాదిగ గోవిందమ్మను బయటకు ఎత్తుకుని వచ్చిన వెంటనే, ఎలాంటి కరెంటు సమస్య లేకున్నా, గ్రామం మొత్తం కరెంట్ తీయించారు. మహిళను ఈడ్చుకుంటూ వచ్చే సందర్భంగా ఆమె చీర ఊడిపోయినా పట్టించుకోకుండా లంగా జాకెట్ తోనే కరెంట్ స్థంబానికి కట్టేసి, చాకలి రామాంజనేయులు తో మొదలైన అసభ్య ఘటన లో గోవిందమ్మ ప్రయివేట్ పార్ట్స్ ను చేతులతో పిసుకుతూ, ముద్దులు పెడుతూ, కులం పేరుతో బూతులు తిట్టుకుంటూ ఇతరులను కూడా అసభ్యంగా ప్రవర్తించమని ప్రోత్సహించారు. విషయం తెలుసుకున్న దళితవాడ ప్రజలు, గోవిందమ్మ కుమారుడు రాజు ఘటన జరుగుతున్న ప్రాంతానికి ఏడుస్తూ పరిగెత్తుకొని వచ్చి కాళ్ల వెళ్ళపడినా ఎలాంటి కనికరము చూపలేదు. గోవిందమ్మ కు చంటి సినిమాలో లాగా వికలాంగుడితో తాళి కట్టించి, ఆపై సామూహిక అత్యాచారం చేసి, పెట్రోల్ పోసి తగలబెట్టాలని పెట్రోల్ డబ్బాలు కూడా సమకూర్చుకున్నట్లు తెలిసింది. విషయాన్ని వెంటనే పోలీసులకు తెలియజేయడంతో 20 నిమిషాలలో అక్కడికి వచ్చిన పోలీసులు, అసభ్యకరంగా జరుగుతున్న ఘటనను అడ్డుకునే ప్రయత్నం చేయగా, పోలీసులపై కూడా తిరగబడ్డారు. అప్పటికే వారితో వాగ్వాదానికి దిగిన సర్పంచ్ ఇస్మాయిల్ పై కూడా పిడుగుద్దులు కురిపించారు. మరో 15 నిమిషాల్లో అక్కడికి వచ్చిన ఎస్.ఐ బలవంతంగా వారిని చెదరగొట్టి, స్తంభానికి కట్టిన గోవిందమ్మను విడిపించి తన జీపు వద్దకు తీసుకొని వెళ్తుండగా, తీసుకొని వెళ్తున్న గోవిందమ్మ మీద ఉన్న లంగా, జాకెట్ లాగి పడేసారు. నగ్నంగానే జీపులోకి తోసేసిన ఎస్సై అక్కడి నుండి వెళ్లే ప్రయత్నం చేశారు. అయినా సరే వెళ్ళనివ్వకుండా మహిళలు జీపు ముందు వచ్చి పడుకొని, జీపు వెళ్లకుండా అడ్డుకున్నారు. జీపు ముందు పడుకున్న వాళ్లను పోలీసులు చాకచక్యంగా పక్కకు తప్పిస్తూ ఉండగా, ఎస్.ఐ జీపు తోలుకొని స్పీడ్ గా వెళ్లిపోయాడు. పెద్దకడబూరు పోలీస్ స్టేషన్ కు కూడా ఎక్కడ గుంపుగా వస్తారో అనే భయంతో పక్క గ్రామం దాకా వెళ్లి నగ్నంగా ఉన్న గోవిందమ్మ కు చీర చుట్టించి అక్కడి నుండి ఆమెను కోసిగి పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి గోయిందమ్మ ప్రాణాలు కాపాడారు. అయితే ఘటనకు కారణమైన, ఘటనను నిర్బందంగా ప్రోత్సహించిన, ఘటన లో పాల్గొన్న 35 మంది పేర్లను మాదిగలు ఎస్.ఐ కి రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినా వాళ్లను పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్ళలేదు. 2024 సెప్టెంబర్ 12 రాత్రి 9 గంటలనుండి 2024 సెప్టెంబర్ 13న సాయంత్రం 3:30 గంటల దాకా దాడికి గురైన గోవిందమ్మను తమ సమక్షంలోనే ఉంచుకున్న పోలీసులు ఎలాంటి కేసు నమోదు చేయకుండా రాజీ చేసే ప్రయత్నం చేశారు. 3 గంటల అనంతరం కె.వి.పి.యస్ మరియు ఇతర దళిత సంఘాలు గా జిల్లా వ్యాప్త ఆందోళనలకు పిలుపు ఇచ్చిన తరువాత మేలుకున్న పోలీసులు కులదురహంకారంతో ఘటనను ప్రోత్సహించిన, పాల్గొన్న వారిని పక్కన పెట్టి, కులాంతర వివాహం చేసుకున్న చాకలి నాగలక్ష్మి బంధువులు, చాకలి కులస్తులు 10 మందిపై అప్పటికప్పుడు కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారు. 2024 సెప్టెంబర్ 14 న సాయంత్రానికి జిల్లా అధికారుల చొరవ, సామాజిక సంఘాల వత్తిడితో 08 మందిని అరెస్ట్ చేశారు. అసలు దోషులను వదిలేశారు.
కర్నూలు జిల్లా, పెద్దకడుబూరు మండలం, కల్లుకుంట గ్రామంలో జరిగిన ఈ ఘటన రాష్ట్రంలోనే కర్నూలు జిల్లాలో ఉన్న అంటరానితనం యొక్క తీవ్ర రూపాన్ని బట్టబయలు చేస్తోంది. దీన్ని నిర్మూలించడం కోసం అంటరానితనం, కుల దురహంకారం చూపే వారిపట్ల చట్టం కఠినంగా వ్యవహరించాల్సి ఉంది. కాని ఘటనలో పాల్గొన్న ప్రధాన నిందితులు వేరే కులాలకు చెందిన వారు కావడం, వారిపై కేసు పెడితే మరిన్ని గొడవలు జరుగుతాయి అనే చిన్న కారణంతో అసలు ముద్దాయిలను తప్పించడం ఎంతవరకు కరెక్ట్. ఇది వివక్షత, అంటరానితనాన్ని అలాగే కొనసాగించడానికి ఇచ్చిన చట్టబద్ధమైన మద్దతు, ఇది కూడా ప్రధాన మైన నేరం. బాధిత మాదిగ గోవిందమ్మ తో పాటు ప్రత్యక్ష సాక్షుల ఫిర్యాదు మేరకు ఘటనలో ఉన్న 35 మంది నిందితులపైన కేసు నమోదు చేయాలని కోరుతున్నాము. అలాగే లైన్ మెన్ వీరేష్ పైన, కరెంట్ తీసి పథకం అమలులో భాగస్వామ్యం అయిన బోయ హరికృష్ణ పైన, కులాంతర వివాహం జరిగిన ప్రారంభం లోనే కేసు నమోదు చేయకుండా సివిల్ పంచాయతీ చేసిన డిఎస్పి సి.ఐ ఎస్.ఐ లపై కేసు నమోదు చేయాలి. ఘటన జరిగిన తర్వాత 17 గంటలపాటు కేసు నమోదు చేయకుండా తాత్సర్యం చేయడం తో పాటు, ఘటన కు అసలు కారకులైన వారిని తప్పించి, బలహీనులైన రజకుల పై మాత్రమే కేసు నమోదు చేసి కేసును తప్పుదారి పట్టిస్తున్న యస్.ఐ పై కూడా కేసు నమోదు చేయించ వలసిందిగా కోరుతున్నాము.
డిమాండ్స్
1. సెక్షన్లు బి.ఎన్.ఎస్ 109 (2), 61( 1),(2), మరియు ఎస్సీ ఎస్టీ %ూాషి 2015. 3 (2) . క్రింద కేసు నమోదు చేయాలి.
2. స్పెషల్ ఆక్ట్ చెప్పున్నట్లుగా బాధిత కుటుంబానికి తుపాకీ ఆయుధాల లైసెన్స్ ఇవ్వాలి. చట్టం చెబుతున్నట్లుగా 1995 రూల్స్ 3 జీవో ఎంఎస్ నెంబర్ 114 ప్రకారం వారి ప్రాణాలకు, వారి ఆస్తి భద్రతలకు హామీలు ఇచ్చే విధంగా ఆయుధాల లైసెన్స్ ఇవ్వాలి.
3. ప్రిన్సిపుల్ యాక్ట్ 1989, అమెండ్మెంట్ 2015, సెక్షన్ 17 ప్రకారం, జిల్లా కలెక్టర్,ఆర్డీవో, డిఎస్పి ,జెడి తో వెంటనే కమిటీ ఏర్పాటు చేసి, ఐదు అంశాల నివేదికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలని మరియు ఆ గ్రామాన్ని అత్యాచారం జరగబోయే ప్రాంతంగా ప్రకటించి తగు చర్యలు చేపట్టాలి.
4. 1995 రూల్స్ 6 (1) (2) ప్రకారం అందుబాటులో ఉన్న ఎమ్మార్వో ,డిఎస్పీ వెంటనే గ్రామాన్ని సందర్శించాలని,చట్టం చెబుతున్నప్పటికీ వెళ్లలేక పోవడానికి కారణాలేమిటి అనే అంశం పై ఉన్నత రెవిన్యూ అధికారుల చేత విచారణ చేయాలి.
5. స్పెషల్ ఆక్ట్ ప్రకారం అత్యాచారాలు జరిగిన ప్రాంతాల్లో (దాడులు, అవమానాలు,సెక్షన్ 3, కింద వచ్చే నేరాలు జరిగిన వెంటనే) వెంటనే మీకై మీకు తెలిసినా, ఎవరన్నా చెప్పినా,పేపర్లో చూసిన వెంటనే సంఘటన స్థలాన్ని సందర్శించి,జరిగిన మాన, ప్రాణా,ఆస్తుల వివరాలను,నిందితుల, బాధితుల పేర్లను సేకరించి,రెవిన్యూ ఉన్నత అధికారులకు అందించాల్సి ఉంది. రాష్ట్ర మే అవమాన కరంగా భావించే ఘటన జరిగినా ఎందుకు ఆపని చేయలేదు. ఇలా చేయని అధికారులపై విచారణ చేయాలని కోరుతున్నాము.
6. బాధిత మహిళ గోవిందమ్మ, సాక్షి రాజు చెప్పిన మరో 20 మంది అసలు ముద్దాయిలను ఎఫ్.ఐ.ఆర్ లో చేర్చాలి.
7. ఈ ఘటనతోపాటు జిల్లాలో రోజుకోచోట అన్నట్లుగా దళితులపై దౌర్జన్యాలు జరుగుతూ ఉన్నాయి. అన్నింటి పైన సమగ్రమైన విచారణ జరిపించి,కులవివక్షత, అంటరానితనం నిర్మూలన కోసం కృషి చేయాలని కోరుతూ మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజినేయ స్వామి గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె.వి.పి.ఎస్ రాష్ట్ర కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న, ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు ప్రసన్న కుమార్,అశోక్, డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షులు వై. రాము తదితరులు ఉన్నారు.
సామాజిక ఉద్యమాభి వందనములతో..
జి రామన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వై.యఫ్.ఐ
అంద్ర మాల్యాద్రి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.పి.యస్
సెల్ : 9490300366

1. తెలుగు కృష్ణమూర్తి టి అనుమన్న,
2. బోయ చిలకళడోన లక్ష్మన్న అంజినయ్య,
3. చాకలి రామాంజనేయులు తిక్కన్న,
4. తెలుగు నరసప్ప ఎద్దుల దుబ్బన్న,
5. బోయ బసవరాజు అంజినయ్య,
6. తెలుగు ఎర్రన్న ఎద్దుల దుబ్బన్న,
7. నర్సింగప్ప లక్ష్మన్న,
8. లచ్చుమారి తిక్కప్ప,
9. చిలకళడోన దేవేంద్ర రామన్న,
10. బోయ నాగేంద్ర రామయ్య,
11. చిన్న నాగేంద్ర ల ప్రత్యక్ష ప్రోత్సాహంతో కులాంతర వివాహం చేసుకున్న అమ్మాయి



# చెందనూరు నాగరాజు బి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి ఆదేశాల మేరకు బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో ఘనంగా రామస్వామి నాయక్ జయంతి

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణంలోని మంగళవారం పెరియార్ రామస్వామి నాయక్ జయంతి. బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆదేశాల మేరకు. ఇన్చార్జి ఉల్లిగప్ప మరియు బీఎస్పీ నాయకులు కార్యకర్తలు పెరియార్ రామస్వామి నాయక్ జయంతిని రాయదుర్గం కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు.ఉల్లిగప్ప మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు కోసం ఎన్నో ఉద్యమాలు కార్యక్రమాలు నడిపిన వ్యక్తి అలాంటి వ్యక్తి జయంతిని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో జరుపుకోవడం. సంతోషం అన్నారు ఆయన ఆశయాలను. కొనసాగిస్తున్న బహుజన్ సమాజ్ పార్టీ. బుధవారం అనంతపురం నగరంలోని ఎన్జీవో హెూమ్ లో బీసీ కులగణంపై సమావేశం జరగబోతుందన్నారు బాబా సాహెబ్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే పెరియార్ రామస్వామి నాయక్ సాహు మహారాజ్ కాన్సిరాం. ఆశయాలను కొనసాగిస్తున్న పార్టీ కేవలం బహుజన్ సమాజ్ పార్టీ బీసీలకు జరిగిన అన్యాయాన్ని. పూర్తిస్థాయిలో బుధవారం మేధావులు నాయకులు బహుజన



సమాజ్ పార్టీ నాయకులు సమావేశం జరగబోతుంది అన్నారు. రాయదుర్గం నియోజవర్గంలో సంబంధించిన బిసి వర్గానికి చెందిన ప్రజలు నాయకులు మేధావులు ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# పెద్దకడబూరు మండల కేంద్రంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛతా హి సేవ!

**అక్షర విజేత పెద్దకడబూరు:**
ఎం.పీ.డీ.వో జనార్ధన్, పెద్దకడబూరు గ్రామ సర్పంచ్ యం రామాంజనేయులు, ఆధ్వర్యంలో ఎం.పీ.డీ.వో ఆఫీస్ రోడ్డు క్లీన్ చేయించి బ్లీచింగ్ పౌడర్ తో శానిటైజేషన్ చేయడం జరిగింది సెప్టెంబర్ 17నుంచి అక్టోబర్ 2వ తారీకు గాంధీ జయంతి వరకు నిరంతరం శానిటైజేషన్ కార్యక్రమాలు గ్రామంలో నిర్వహించడం జరుగుతుంది.ూ







# శ్రీశైల గిరిప్రదక్షిణ

**అక్షరవిజేత, శ్రీశైలం :**
శ్రీశైల ఆలయం మంగళవారం సాయంత్రం పౌర్ణమి ఘడియలు ఉండటంతో గిరిప్రదక్షణ కార్యక్రమాన్ని సంప్రదాయ బద్ధంగా నిర్వహించింది శ్రీస్వామి అమ్మవార్ల మహామంగళహారతుల అనంతరం ఆలయ మహాద్వారం నుండి మొదలైన ఈ ప్రదక్షిణ గంగాధరమండపం, అంకాళమ్మ ఆలయం, నందిమండపం,బయలువీరభద్రస్వామి ఆలయం ఇలా అనేక ప్రదేశాల అనంతరం రుద్రవనం నుంచి నందిమండపం వద్దకు రావడంతో ఈ గిరి ప్రదక్షిణ ముగిసింది.శ్రీశైలక్షేత్రములోని ప్రాచీనమఠాలను, ఆలయాలను భక్తులచేత దర్శింపజేయిస్తూ వారిలో భక్తిభావాలను మరింతగా పెంపొందింపజేయాలని, అదేవిధంగా క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడంలో భాగంగా ఈ గిరిప్రదక్షిణను నిర్వహించటం జరిగింది.



# గుల్లంకి వారి వీధి (గును పూడి)అంగన్వాడి సెంటర్ నందు ఘనంగా పోషకాహార మాస ఉత్సవాలు...

**అక్షరవిజేత,భీమవరం:**
పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం పరిధిలో గల గుల్లంకి వారి వీధి (గునుపూడి) అంగన్వాడి సెంటర్ నందు పోషకాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు ఆనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సి.జె.పి.ఓ. జె.కే.ని లక్ష్మీకాంతం మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారం గురించి ఆల్బెండజోల్ మాత్రల యొక్క ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. కార్యక్రమంలో సూపర్వైజర్ సరళ అంగన్వాడీ కార్యకర్తలు పి. రాహేలు, ఆశ ,బి. బేబీ రాణి





# నల్లజర్ల మండలంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గంనల్లజర్ల మండలం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు,. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకుని. అనంతపల్లి ఎలిమెంటరీ స్కూల్లో , అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా. మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సంధ్య , ఏఎన్ఎం దీప్తి, గౌతమి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బెండోజెల్ టాబ్లెట్ ను పంపిణి చేసినట్లు సి హెచ్ ఓ .సంధ్య తెలిపారు..ం



# రాయదుర్గం నియోజకవర్గంలో పోలీసు సిబ్బంది కొరత తీర్చండి:- ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజవర్గంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమల రావు ను కలిసిన రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆయన మంగళవారం సాయంత్రం మంగళగిరిలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో డీజీపీ తిరుమల రావుని కలిశారు. సిబ్బంది కొరత వల్ల పోలీసులు విపరీతమైన పని భారాన్ని భరించాల్సివస్తోందని కాలవ కోరారు ముఖ్యంగా కర్ణాటక సరిహద్దులో ఉన్న



రాయదుర్గం నియోజకవర్గంలోని ఐదు పోలీస్ స్టేషన్లలో కానిస్టేబుళ్ల కొరత అధికంగా మారిందన్నారు ఫలితంగా సరిహద్దు నిఘాతో పాటు ఇతర పోలీసు కార్యక్రమాలకు ఇబ్బందిగా ఉందన్నారు పోలీసు సిబ్బంది కొరతను తీర్చడానికి తగు చర్యలు తీసుకోవాలని డీజీపీ ద్వారకా తిరుమల రావు ను. కాలువకోరారు.

# తమలపాకు రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్

**అక్షరవిజేత,పాయకరావుపేట.**
తమలపాకు రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ అన్నారు. మండలంలోని సత్యవరంలో మంగళవారం తమలపాకు రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తమలపాకు రైతులు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. ఈ సంధర్భంగా కెవివి ప్రసాద్ మాట్లాడుతూ... తమలపాకు రైతుల సమస్యలను పరిష్కరించుకునేందుకు సంఘంగా ఏర్పడాలని సూచించారు. తమలపాకు పంటకు ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయాలని, తద్వారా రైతుకు పంట పండించేందుకు పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. మిగిలిన పంటలు లాగే తమలపాకు పంటకు కూడా భీమా సౌకర్యం కల్పించాలని, తమలపాకు ఆకులను కోసిన తర్వాత గ్రేడింగ్ చేసుకునేందుకు షెడ్లు నిర్మించాలని, అవసరమైన మేరకు కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేయాలని, బ్యాంకు రుణాలు ఇవ్వాలని, కౌలు రైతు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, తమలపాకు పంటకు మద్దతు ధర ప్రకటించాలని తదితర డిమాండ్లు చేస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కెవివి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జాతీయ సమితి సభ్యులు రావు జగ్గారావు, అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు కాళ్ళ మాతినాయుడు, విసిబి డైరెక్టర్ డాక్టర్ చెలికాని కృష్ణ మోహన్ రావు, రౌతు రామచంద్ర, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షులు వెలుగుల అర్జునరావు, స్థానిక తమలపాకు రైతులు పాల్గొన్నారు.



# దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి...

- ఎస్సీ వ్యతిరేక వర్గీకరణ పోరాట సమితి చేసి డిమాండ్ జేఏసీ డిమాండ్...
- జేఏసీ రాష్ట్ర దళిత నాయకులు కోన.జోసెఫ్...

**అక్షరవిజేత,భీమవరం:**
ఈ రోజు భీమవరం లో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మాలల జేఏసీ తాత్కాలిక ఆఫీస్ నందు వర్గీకరణ జిల్లా అధ్యక్షులు ఈది రవి కుమార్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం



నిర్వహించారు.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం 16 -9 2024 రాత్రి జువ్వల పాలెం లో ఈదా యాకోబు పై కొంతమంది స్థానిక క్షత్రియులు అమాను సుంగా కొట్టి కులం పేరుతో దూషించి అవమాన పరిచిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు రిమాండ్ కు పంపాలని ఎస్సీ వర్గీకరణ ముఖ్య సభ్యులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వర్గీకరణ ముఖ్య నాయకులు కోనా జోషప్ , మీసాల జయరాజు, గుడిసె అనిల్ కుమార్, మద్రి కృపాదానం, తాలూరి రాజ్ కుమార్, బుంగ ఆదమ్, ఆధార్ రాజు, డిమాండ్ చేశారు

# హిందూ మహా గణపతి-అంగరంగ వైభవంగా నిమర్జనం

## గణనాథుని ఊరేగింపుకు భారీగా తరలి వచ్చిన ప్రజలు

**అక్షర విజేత. రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం పట్టణంలోని కనేకల్ రోడ్ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన హిందూ మహాగణపతి మండపం దగ్గర మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు యూత్ చిన్నలు పెద్దలు మహిళలు వైట్ టీషర్టు ధరించి ఆడుతూ పాడుతూ కళాకారులతో కీళ్లు గుర్రాలు, మెరికట్లు,తమాషా వేషధారణ బొమ్మలు,భారీ వేషధారణ బొమ్మ వీట నడుమ స్వామి వారి ఊరేగింపు కనేకల్ రోడ్డు నుంచి వినాయక సర్కిల్ శాంతినగర్ ఊరేగింపు నిర్వహించారు. మండలంలో నే ఇంత భారీ ఎత్తున నిమర్జనం చేసేది ఇందు మహాగణపతి నిమర్జనానికి ఓ ప్రత్యేకత ఉండటం విశేషం సమీపంలోని చెరువులో స్వామివారిని అంగరంగ వైభవంగా నిమర్జనం చేశారు.నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హిందూ మహా గణపతి కమిటీ వారు అధ్యక్షులు యూత్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సొసైటీ ఎదుర్కొంటున్న సమస్యల సాధనకు హేక్తాన్ వేదికగా నీలవారీ నిలవాలి...

**అక్షరవిజేత,భీమవరం :**
సొసైటీ లో ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యల సాధనకు హేక్తాన్ ఒక వేదికగా నిలవాల ని ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు అన్నారు. కళాశాల టెక్నాలజీ సెంటర్ ఆధ్వర్యంలో 12 గంటల పాటు నిర్విరామంగా జరిగే హేక్తాన్ కార్యక్రమాన్ని ఆయన మంగళవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భం గా టెక్నాలజీ సెంటర్ హెడ్ డాక్టర్ ఎన్ గోపాలకృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన ప్రారంభ ప్రారంభంలో డాక్టర్ జగపతి రాజు మాట్లాడుతూ 2017లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యువ మేధావులను ప్రోత్సహించేందుకు ప్రారంభిం చిన స్మార్ట్ ఇండియా హ్యాక్తాన్ కార్యక్రమం లో తమ కళాశాల విద్యార్థులు ఇప్పటికే జాతీయ స్థాయిలో రెండుసార్లు ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచారని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో కూడా జాతీయస్థాయిలో జరిగే పోటీల్లో తమ విద్యార్థుల ప్రతిభ చాటాలని ఆయన కోరారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణమరాజు మాట్లాడుతూ హేక్తాన్ పోటీలు విద్యార్థుల భవిష్యత్తు కు మార్గదర్శకంగా నిలుస్తాయ ని ప్రతి ఒక్కరూ చాలెంజిగా తీసుకోవాలని ఆయన సూచనలు చేశారు. ఈ సందర్భంగా టెక్నాలజీ సెంటర్ హెడ్ డాక్టర్ ఎన్ గోపాలకృ ష్ణమూర్తి మాట్లాడుతూ త్వరలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఇది ప్రాథమిక వేదికగా నిలుస్తుందని చెప్పారు. కళాశాలలో అన్ని ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన 100 టీంలు ఇందులో పాల్గొనగా అందులో నుండి 50 టీమ్స్ ని ఎంపిక



చేసి వారిని జాతీయస్థాయి పోటీలకు పంపనున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో ఇంటర్నల్ హ్యాక్తాన్ కన్వీనర్ డాక్టర్ ఎం సురేష్ బాబు, కోఆర్డినేటర్ కురెళ్ళ పవన్ కుమార్, మహర్షి కన్సల్టెన్సీ సీఈఓ ఎం శ్రీనివాస్ వర్మ, క్యారీ షేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ శివ పవన్ కుమార్ రాజు, ఎంట ర్ప్రెన్యూర్ డి శ్రీనివాసరెడ్డి, పి జి ఎస్ ఎన్ వెంకట సాయి తదితరులు బృందాలుగా ఏర్పడి హేక్తాన్ ఎవల్యూట్ చేస్తారని పేర్కొన్నారు.

# ఘనంగా రాష్ట్ర ప్రధాని నరేంద్ర మోదీ 74 వ జన్మదిన వేడుకలు

**అక్షర విజేత,విస్సన్నపేట**
విస్సన్నపేట మండలంలో బిజెపి యస్.సి మోర్చా ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ 74 వ జన్మదినం మహోత్సవం సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురంధరేశ్వరి, మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్,యన్.టి.ఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి.శ్రీరామ్,మోర్చా అధ్యక్షులు రుద్రపాటి.వెంకటేశ్వరావుఆదేశాలతో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిన విస్సన్నపేట మండల బిజెపి యస్.సి-మోర్చా నాయకులుమంగళవారం నవభారత నిర్మాత, భారతమాత ముద్దుబిడ్డ, భారత 15 వ ప్రధానమంత్రి శ్రీ.నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు పురష్కరించుకొని తిరువూరు నియోజక వర్గ విస్సన్నపేట మండలంలోని కూలేటి హరిజనవాడ,రాజీవ్ నగర్ కాలనీలో మొక్కలు నాటి కేక్ కట్ చేసి ప్రధాని మోదీ 74 వ జన్మదిన వేడుకలను జరుపుకొని శుభాకాంక్షలు తెలియ చేశారు.ఈ కార్య క్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పులపాక బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా కమలాకర్, మండల అధ్యక్షులు లాం కొండలరావు బిజెపి నాయకులు మధు (జనరల్ స్టోర్స్), బిజెపి కందుకూరి.మోహన్,టి.డిపి సీనియర్ నాయకులు కృష్ణ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆకుల రాధా,తెలుగుదేశం పార్టీ నాయకులు పులపాక శ్రీనివాసరావు, తాతకుంట్ల



టిడిపి పార్టీ అధ్యక్షులు మేడా రాజశేఖర్, ఎస్సీ మోర్చా జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కోలేటి రంగారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు ,లలిత సూపర్ మార్కెట్ రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు తుమ్మలపల్లి అనిల్,మండల ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మురుగుల.ప్రసాద్, పేరాబత్తుల పున్నమయ్య, హైందవ శక్తి జిల్లా అధ్యక్షురాలు కొత్తూరు ప్రసన్న,మణికంత, పేరాబత్తుల.ప్రభాకర్ , మేకల.నాగ రాజు, కూటమి నాయకులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల స్వేచ్ఛకై పోరాడిన పెరియార్ రామస్వామి145వ జయంతి!

**అక్షర విజేత కర్నూల్ జిల్లా బ్యూరో:**
మహిళల స్వేచ్ఛకై ,హక్కులకై పోరాడిన ఉద్యమకారుడు పెరియార్ ఇ.వి.రామస్వామి అని యస్సీ.యస్టీ. బిసి. మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో పెరియార్ రామస్వామి145 వ జయంతి కార్యక్రమాన్ని మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి నిర్వహించారు. ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ పెరియార్ రామస్వామి కరుడుగట్టిన నాస్తికవాది అని హిందూ మతాన్ని , బ్రాహ్మణ వర్గాన్ని పెరియార్ తీవ్రంగా ద్వేషించారని ఆమె తెలిపారు. పెరియార్ కాంగ్రెస్ పార్టీలో వున్నప్పుడు కల్లు దుకాణాలకు వ్యతిరేకంగా పెరియార్ భార్య నాగమ్మాయి , పెరియార్ సోదరి బాలాంబాల్ ముందుండి పోరాడారని , మహిళలను కూడా ఉద్యమంలో భాగస్వాములను చేస్తూ ప్రోత్సహించారని ఆమె అన్నారు. పెరియార్ తమిళనాడులో ఆత్మగౌరవ ఉద్యమాన్ని పెద్ద ఎత్తున చేయడమే కాకుండా ద్రవిడ ఉద్యమ నిర్మాత కూడా అని ఆమె అన్నారు. 1930 సంవత్సరంలో హిందీ భాషను మద్రాసు పాఠశాలల్లో ప్రవేశ పెట్టినప్పుడు పెరియార్ హిందీ వ్యతిరేక ఉద్యమాన్ని పెద్ద ఎత్తున చేపట్టి చివరికి హిందీ బోధనను విరమింపజేసిన గొప్ప ఆత్మగౌరవ వాదీ అని ఆమె తెలిపారు. పెరియార్ రామస్వామి తమిళనాడులోని కోయంబత్తూరులో 17-9-1879 న జన్మించారని ఆమె తెలిపారు. పెరియార్ మనువాదానికి వ్యతిరేకంగా బ్రాహ్మణ వాదాన్ని కూకటి వేళ్ళతో పెకలించి వేయాలని నిర్ణయించుకుని దాని కోసం నిర్భయంగా తన జీవిత కాలమంతా పోరాడారని ఆమె తెలిపారు. పెరియార్ గొప్ప సామాజిక విప్లవకారుడు అని పెరియార్ ఆలోచనా విధానాన్ని ఆచరించే ప్రతిఒక్కరూ మనుధర్మానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని అప్పుడే పెరియార్ ఆశయ సాధనలో భాగస్వాములము కాగలమని ఆమె అన్నారు.



## పెద్దకడబూరు ప్రైమరీ స్కూల్ స్వచ్ఛతాహి సేవ 2024

**అక్షర విజేత పెద్దకడబూరు:**
కార్యక్రమం ఉద్దేశించి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎం.పీ.డీ.వో జనార్దన్ పి.ఆర్.ఏ.ఈ మల్లయ్య ఏ.ఎన్.ఎం ఆశా వర్కర్లు సచివాలయ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు స్వచ్ఛభారత్ ఎమ్మార్సీ నారాయణ పాల్గొనడం జరిగింది.



## సి.పి.యం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభకు పాలకుర్తి తిక్కారెడ్డి!

**అక్షర విజేత కర్నూలు జిల్లా బ్యూరో:**
కర్నూలు నగరంలోని టి.జి.వి లలిత కళా సమితిలో జరిగిన ప్రజా పోరాటాల కమ్యూనిస్టు యోధుడు సి.పి.యం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభకు కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వరరావు యాదవ్ హాజరు కావడం జరిగింది.ద



## పారిశుద్ధ్య నిర్మూలన కోసం యువత ముందుకు తరలి రండి -మునిసిపల్ చైర్ పర్సన్ పోరాళ్ళు

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం పట్టణంలో పారిశుద్ధ్య నిర్మూలన కోసం యువత ముందుకు రావాలని మునిసిపల్ చైర్ పర్సన్ పోరాళ్ళు శిల్ప మునిసిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం ఉదయం మునిసిపల్ చైర్ పర్సన్ పోరాళ్ళ శిల్ప ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ 2024 స్వభావ్ స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛత క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మొలకల్మూర్ రోడ్డు నందు ర్యాలీ నిర్వహించి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది అందరూ స్వచ్ఛత ప్రతిజ్ఞ చేసారు. పరిసరాల పరిశుభ్రత కోసం పారిశుద్ధ్య నిర్మూలనపై యువతకు అవగాహన కల్పించి చెత్త నిర్మూలన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఓబులచారి రోడ్డు మారెమ్మ గుడి పరిసర ప్రాంతాలు, పెన్షన్ భవన్ పరిసర ప్రాంతాలు, మొలకల్మూర్ రోడ్డు విద్యార్థి స్కూల్ దగ్గర ప్రాంతాలను ఎంపిక చేసుకుని ఆ ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు ప్రజా ప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు చేపట్టారు. పారిశుద్ధ్య నిర్మూలన కార్యక్రమంలో యువత భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, వార్డు ఇన్చార్జ్లు, శానిటరీ ఇన్స్పెక్టర్ రవీంద్ర మునిసిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






# పంచాయతీల అభివృద్ధితోనే గ్రామస్వరాజ్యం

**- గ్రామసభలతో వరల్డ్ రికార్డ్స్ సాధించిన ఉప ముఖ్యమంత్రి పవన కళ్యాణ్**

**- పల్లెల ప్రగతికి బాటలు వేస్తున్న పవన్ కళ్యాణ్**

**- జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**



అక్షర విజేత చిలకలూరిపేట

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన 100 రోజుల లోపు సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నారని, గ్రామాల ఆర్థిక పరిపుష్టికి, అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ఆగస్టు 23న స్వర్ణ గ్రామ పంచాయతీ పేరిట రాష్ట్ర వ్యాప్తంగా 13,326 గ్రామ పంచాయతీల్లో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించి,. రూ.4500 కోట్ల విలువైన ఉపాధి హామీ పనులకు తీర్మానాలు చేశారని పేర్కొన్నారు. . ఒకేరోజు ఈ స్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో సభలు నిర్వహించడం అతిపెద్ద గ్రామ పాలనగా గుర్తిస్తూ వరల్డ్ రికార్డ్స్ యూనియన్ తమ రికార్డుల్లో నమోదు చేసిందన్నారు. పంచాయతీల అభివృద్ధితోనే గ్రామస్వరాజ్యం సాధ్యమన్న విషయాన్ని నమ్మి పవన్‌కళ్యాణ్ ఈ దిశగా అడుగులు వేస్తున్నారని, రానున్న రోజుల్లో గ్రామాల స్వరూపం మారిపోనున్నదని ఆకాంక్ష వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధితోనే ప్రగతి సాధ్యం... గతంలో వైసీపీ పాలనలో పంచాయతీలకు అరకొర నిధులు.. ఆపై మొక్కుబడి సమావేశాలు.. ఏటా జరిగే తంతని, కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కల్యాన్ తనదైన శైలిలో పంచాయతీ అభివృద్ధిపై దృష్టిసారించారని వివరించారు. . గ్రామాల అభివృద్ధితోనే ప్రగతి సాధ్యమని నమ్మిన ఆయన.. ఈ దిశగా సమర్థుడైన అధికారి కోసం అన్వేషించారని,. కేరళలో పనిచేస్తున్న చిలకలూరిపేట వ్యాస్తవ్యుడు, తెలుగు ఐఏఎస్ అధికారి కృష్ణతేజను ఏరికోరి ఎంచుకున్నారని గుర్తు చేశారు. దేశ వ్యాప్తంగా పంచాయతీ సమావేశాలు, గ్రామ సభలు ఏయే రాష్ట్రంలో ఏ విధంగా జరుగుతున్నాయో అధ్యయనం చేసిన కృష్ణతేజ. మొదట ఉపాధి హామీ పథకంద్వారా చేపట్టే గ్రామసభలపై దృష్టి సారించారని వెల్లడించారు. గ్రామ స్వరాజ్యం పవన్ కళ్యాణ్‌తోనే సాధ్యం. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పంచాయతీల్లో పనులు నిర్వహించాలంటే కచ్చితంగా గ్రామసభల ద్వారా పనులు ఆమోదిస్తూ తీర్మానాలు చేయాల్సి ఉంటుందన్నారు. . ఈ క్రమంలో ఉపముఖ్యమంత్రి ముందుగా ఉపాధి పనులకు సంబంధించి గ్రామ సభలను రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు నిర్వహించాలని నిర్ణయించి,. ఈ గ్రామ సభలను ఒక ఉద్యమం లాగా నిర్వహించారని పేర్కొన్నారు. . సాక్షాత్తు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభల్లో పాల్గొని గ్రామసభల ప్రత్యేకతను చాటారని కొనియాడారు. ఈ క్రమంలో 13,326 గ్రామ పంచాయతీల్లో ఒకేరోజు సభలు నిర్వహించడం ద్వారా వరల్డ్‌రికార్డు సాధించారన్నారు. రానున్న రోజుల్లో పల్లెల స్వరూపం మారనుందని, గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కల పవన్ కళ్యాణ్‌తోనే సాధ్యమౌతుందన్నారు.

# వన్ ఇండియా- బెస్ట్ ఇండియా దార్శనికులు ప్రధాని మోడీ..

**- బీజేపీ కార్యకర్తలకు మోదీ నాయకత్వం స్ఫూర్తిదాయకం ప్రధాని మోది పుట్టినరోజు సందర్భంగా పారిస్ ఒలింపిక్స్లో పాల్గొన్న క్రీడాకారిణి జ్యోతిక...**

**- మాజీ సైనికులను సత్కరించిన కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ...**







లిఅక్షరవిజేత,భీమవరం:

ప్రధాని మోది దార్శనికత, బలమైన నాయకత్వమని, భారతదేశం మాత్రమే కాదు, ప్రపంచం మొత్తం అతని దూరదృష్టి, జలమైన నాయకత్వాన్ని చూపించని చిక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజా శ్రీనివాస వర్మ అన్నాడు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని భాకతీయ బసతా యువమోర్చా అధ్యక్షులు కలిదిండి వినోద్ కుమార్ వర్మ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస్ వర్మ చేతుల మీదగా పలు సేవా కార్యక్ర మాలు నిర్వహించారు. 2024 పారిస్ ఒలింపిక్స్ 400 మీటర్స్ రన్నింగ్ లో పాల్గొన్న నరసాపురం కి చెందిన దండి జ్యోతిక కి సన్మానం చేసే రూ 20 వేలు ఆర్థిక సహకారం ఇద్దరు మాజీ సైనికులకు సత్కారం, మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు ఫోటో ఎగ్జిబిషన్ కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ సంపన్నమైన భారతను నిర్మించాలన్నది అంకిత భావంతో దేశాన్ని అభివృద్ధి చేసి భవిష్యత్త్వ తరాలకు ప్రేరణనివ్వాలని మోడీ తపిస్తున్నారని, మోదీ దేశాన్ని పూర్తి సంసిద్ధతలో ఏకాగ్ర తతో, సన్యాసంతో నడిపిస్తు న్నారని అన్నారు. మోడీ మార్గదర్శకంలో దేశానికి సేవ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని అంత్యోదయ అనే మంత్రంతో ప్రతి క్షణాన్ని దేశంతో దేశానికి దేశ ప్రజలకు అంకితం చేసి విజయవం తమైన ప్రధానిగా నిలిచారు లక్షల మంది బిజెపి కార్యకర్తలకు ఆయన నాయకత్వం స్ఫూర్తిదా యకమని ప్రపంచంలో అత్యంత ప్రచారం పొందిన రాజకీయ నేతగా వన్ ఇండియా బెస్ట్ ఇండియా దర్శిని కూడని దర్శిని కూడైనా ప్రధాని మోడీకి జన్మదిన శుభాకాంక్షలు కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ అన్నారు జిల్లా బిజెపి అధ్యక్షులు నార్ని తాతాజీ అవిశ్రాంతమైన కృషి, పట్టుదల, దూరదృష్టి దేశప్రజల జీవితాల్లో పలు మార్పులను తీసుకొచ్చారని అన్నారు. అనంతరం కేక్ కటింగ్ చేశారు. కార్యక్రమంలో కాగిత సురేంద్ర అరసపల్లి సుబ్రహ్మణ్యం, కొమటి. రవి కుమార్, అడబాల. శివ, మొహిద్దిన్ రాజు, గోవర్ధన్, అడ్డగర్ల ప్రభాకర్ గాంధీ, లంక లక్ష్మి రమా దేవి, వదిలి శెట్టి ప్రసాద్, అరసవల్లి.మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా వినాయక నిమర్జన కార్యక్రమం

రామసముద్రం, అక్షర విజేత.

రామసముద్రం వినాయక చవితి పండుగ నుంచి పూజ లందు కుంటున్న మహా గణపతి విగ్రహాలు నిమర్జన కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు.కేంద్రం లోని బోయవీధి(వాల్మీకికాలనీ)బిసి కాలనీ లో అంగరంగ వైభవంగా బొజ్జ గణపయ్యలకు నిమజ్జనం జరిగింది,యువకులు ఎంతో సంతోషంగా రంగులు చళ్ళుకొని వినాయకస్వామి వార్లను పురవీదుల్లో ఊరేగింపు చేశారు, బాణా సంచాలు కాల్చి బళ్లారి డ్రమ్స్



వాయిధ్యాలు మధ్యయువకులు డాన్స్ వేసుకొని మహా గణపతి స్వామివార్ల ను పురవీదుల్లో ఊరేగింపు చేశారు.యువతి యువకులు రంగులు చళ్ళుకొని గణపతి బప్పా మోరియా అంటూ డప్పులు, బ్యాండ్ శబ్దల మధ్య యువతీ, యువకులు, చిన్నారులు డాన్స్ లతో హొూరేంతించారు . ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్సై వెంకటసుబ్బయ్య పోలీస్ సిబ్బంది పర్య వేక్షణలో ప్రశాంతగా నిమర్జనం జరిగింది. సందర్బంగా భక్తులకు అన్నదానం నిర్వహించడం జరిగింది.

## వ్యాధి నిరోధక శక్తిని పెంచేందుకు ఆల్బడజోల్ మింగించాలి, డాక్టర్ దుర్గ భవాని



గోపాలపురం మండలం అక్షర విజేత,

ఒక సంవత్సరం నుండి 19 వ సంవత్సరం వరకు అల్బెడు జోన్ మాత్రలు సద్వినియోగం చేసుకోవాలని హుక్కంపేట పీహెచ్సీ డాక్టర్ బి. వి. వి. దుర్గ భవాని సూచించారు. మంగళవారం మండలంలోని హుక్కంపేట పీహెచ్ పరిధిలో, అంగన్వాడి జిల్లా పరిషత్ ప్రైవేట్ పాఠశాలలు హై స్కూలులో నులిపురుగుల దినోత్స వం సందర్భంగా ఆల్బెడ జోల్ మాత్రలు పంపిణీ చేశారు. పీహెచ్ పరిధిలో 5,323 పిల్లలు ఉండగా, 5,056 పిల్లలకు ఆల్బెడ జోల్ మాత్రలు వేసినట్లు తెలిపారు. హుకుంపేట పిహెచ్సి పరిధిలో పాఠశాలలో 27 జూనియర్ కళాశాల ఒకటి, అంగన్వాడి కేంద్రాల 32, ఈనెల 25వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడినని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిట్యాల లో ప్రధానోపాధ్యాయులు శ్రీపాద లక్ష్మీ నరసింహ శాస్త్రి అధ్యక్షుడు, కమ్యూనిటీ హాల్ ఆఫీసర్ హ రిషి ని, బి, గంగా భవాని, జాతీయ నల్లిపురుగుల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆల్ బెడ్ జోల్ , టాబ్లెట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బుర్ర ఆంజనేయులు, ఈ శ్యాంసుందర్, పి కన్నమ్మ, ఎం మహాలక్ష్మి, ఆశా వర్కర్ సునీత, రమ్య, సిఆర్పి కొయ్య నాగరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## వైద్య శిబిరాలను వినియోగించుకోండి - ఎమ్మెల్యే - చిర్రి



అక్షర విజేత / బుట్టాయిగూడెం.

బుట్టాయిగూడెం మండల కేంద్రంలో విద్యా రోహిణి హై స్కూల్ నందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పునఃస్కరించుకొని వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు . దూర ప్రాంతాలకు వెళ్లి చికిత్స చేయించుకోవడం ఖర్చుతో కూడుకున్న అంశం కాబట్టి , ప్రతి ఒక్కరూ కూడా అందుబాటులో ఉన్న వైద్య శిబిరాలను మరియు ప్రత్యేక క్యాంపులను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు . వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన విద్య రోహిణి ప్రిన్సిపాల్ కొండేపాటి రామకృష్ణను అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి , కరాటం రెడ్డి బాబు , మండల అధ్యక్షులు మెట్ట బుచ్చురాజు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు .

## సేంద్రియ వ్యవసాయం ద్వారా ఆరోగ్యకరమైన పంటలు సాగు చేయాలి

**- ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు**

**- నల్లజర్ల మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో రైతులకు పిలుపు**



అక్షర విజేత, దేవరపల్లి

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. సమావేశం మండల పరిషత్ అధ్యక్షురాలు బంకజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూపంటలపై, అధికంగా ఎరువులు,పురుగుల మందులు వినియోగించడం ద్వారా భూమి లోని సారం పోయి రసాయనఎరువులతో నిండిపోయిందని, వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ సంయుక్తంగా రైతులును సేంద్రియ వ్యవసాయం చేసే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి ఏడాది సేంద్రియ వ్యవసాయ విస్తీర్ణం పెంచే విధంగా కృషి చేయ్యాలని ఎమ్మెల్యే మద్దిపాటివెంకట రాజు అన్నారు ప్రతిరోజు మార్కెట్కు వచ్చే ఆకుకూరలు,కూరగాయల్ల తోటల్లో ఎలుకల మందు పిచికారి చేసి తీసుకుని వస్తున్నారని వాటిని ఒక్కసారి.నీళ్ళతో కడిగి తినివేయ్యడం ద్వారా ప్రజలు.అనేక వ్యాధులకు గురవుతున్నారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.